తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం


సంపుటి:02 సంచిక :224 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 27 బుధవారం నవంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

### ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని

## పూర్తిగా చదవలేదు

**న్యూఢిల్లీ, నవంబర్ 26తెలుగు వెలుగు**



ప్రధాని నరేంద్ర మోదీ కచ్చితంగా రాజ్యాంగాన్ని చదవలేదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని చదవలేదన్న గ్యారెంటీ ఇవ్వగలనని అన్నారు. ఒకవేళ ఆయన ఈ పుస్తకాన్ని చదివి ఉంటే, ప్రతి రోజు ఇలాంటి పనులు చేసేవాడు కాదు అని రాహుల్ అన్నారు. సంవిధాన్ రక్షక్ అభియాన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

వివరాలు 2లో

### పరామర్శించటానికి వెళ్తే

## అడ్డుకుంటారా : ఎమ్మెల్సీ కవిత

### నియంత పోకడలకు నిదర్శనం సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 26తెలుగు వెలుగు**



ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఫుడ్ పాయిజన్‌తో మరణించిన గిరిజన పాఠశాల విద్యార్థిని శైలజ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోవా లక్ష్మీ, అనిల్ జాదవ్‌ను అడ్డుకోవడం దురదృష్టకరమని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ దినోత్సవం నాడే రాజ్యాంగ హక్కులకు రేవంత్ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని విమర్శించారు. నియంతృత్వ పోకడలకు రేవంత్ రెడ్డి సర్కార్ నిదర్శనమని అన్నారు.

వివరాలు 2లో

### ఈవీఎంలు వద్దు..


## బ్యాలెట్ పేపరే కావాలి

### ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లతో ఓటింగ్‌లో అవకతవకలు

### బ్యాలెట్ పేపర్ ఓటింగ్ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తాం

### కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ, నవంబర్ 26తెలుగు వెలుగు:**



ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లతో ఓటింగ్‌లో అవకతవకలు జరుగుతున్నాయని, వాటికి బదులుగా ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్స్‌నే వినియోగించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన అభిప్రాయాన్ని వెల్లడించారు.

వివరాలు 12లో



### 29న సీడబ్ల్యూసీ

## సమావేశం

**ముంబై, నవంబర్ 26తెలుగు వెలుగు**

మహారాష్ట్ర రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాలను మూటగట్టుకున్న నేపథ్యంలో ఆ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశం కాబోతోంది. ఈ నెల 29న సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలోని అగ్ర నేతలందరూ ఈ సమావేశంలో పాల్గొంటారు. మహారాష్ట్ర, హర్యానాల్లో గెలిచేందుకు మంచి అవకాశాలున్నా కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడగానికి కారణాలు ఏమిటి..? లోపాలు ఎక్కడున్నాయ్..? అనే అంశాలు సీడబ్ల్యూ సమావేశంలో చర్చకు రానున్నాయి. అదేవిధంగా దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కూడా సమావేశంలో చర్చించనున్నారు. కాగా, ఈ మధ్య కాలంలో జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో, ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరాజయాలను చవిచూసింది. ఆ రెండు రాష్ట్రాల్లోనూ గెలుపు తమదేనన్న ధీమాతో కాంగ్రెస్ పార్టీ ఉంది. కానీ ఫలితాలు భిన్నంగా వచ్చాయి. హర్యానాలో పూర్తిగా అధికార బీజేపీకి వ్యతిరేక పవనాలు వీచినా.. ఆ పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మార్చుకోలేకపోయింది. మహారాష్ట్రలో కూడా మహాయుతి కూటమిపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. కానీ ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి దాన్ని తనకు అనుకూలంగా మలచుకోవడంలో విఫలమైంది.

# భూసేకరణ త్వరగా చేస్తే

# పనులు చేపడతాం:

### రేవంత్ రెడ్డికి రామ్మోహన్ నాయుడు హామీ



- రేవంత్ రెడ్డికి రామ్మోహన్ నాయుడు హామీ
- ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన తెలంగాణ సీఎం
- వరంగల్ విమానాశ్రయ పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి
- భద్రాద్రి కొత్తగూడెంలో విమానాశ్రయం కావాలన్న సీఎం
- నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తామన్న రామ్మోహన్ నాయుడు
- గున్నాల అనిల్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణలో భూసేకరణ ఎంత త్వరగా పూర్తైతే అంత త్వరగా ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు చేపడతామని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం ఈరోజు కేంద్రమంత్రితో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. వరంగల్ విమానాశ్రయ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు.స్పందించిన కేంద్రమంత్రి... భూసేకరణ ఎంత వేగంగా చేపడితే అంత త్వరగా విమానాశ్రయ నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఆదిలాబాద్ ప్రాంతాల్లోనూ విమానాశ్రయ నిర్మాణాలు ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. ఆయా ప్రాంతాల్లో విమానాశ్రయ నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తామన్నారు.

**తెలుగువాడిగా రెండు రాష్ట్రాలను సమానంగా చూస్తా**

సీఎం రేవంత్ రెడ్డితో పలు విమానాశ్రయ నిర్మాణాలు, స్థలాలపై చర్చించామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఇందులో ముఖ్యంగా వరంగల్ విమానాశ్రయం త్వరగా పూర్తి చేయాలని కోరినట్లు చెప్పారు. ఒక తెలుగువాడిగా తనకు అవకాశం ఉన్నందున... ఏపీతో పాటు తెలంగాణను సరిసమానంగా చూస్తానని, ఎక్కడ విమానాశ్రయాలు అవసరమో చూస్తామన్నారు. రెండు రాష్ట్రాలను సమానంగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి కూడా చిత్తశుద్ధితో ఉన్నారన్నారు.

### మేము ఎవరి కాళ్లు

## ఒత్తలేదు

### రేవంత్‌రెడ్డి పెద్ద శాడిస్ట్



**హైదరాబాద్, నవంబర్ 26తెలుగు వెలుగు**

తాము ఎవరి కాళ్లు ఒత్తలేదని, లుచ్చ పనులు అసలే చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నీ లెక్క లుచ్చా పనులు చేసి.. ఆయన కాళ్లు ఒత్తుకుంటూ ఉండే అలవాటు తనది కాదని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. ఫ్రస్ట్రేషన్‌లో తనను తిడుతున్నావ్ సరే తనకు ఏమీ ఫరక్ పడదన్నారు. ప్రశ్నిస్తే తాను సైకోనా అని ప్రశ్నించారు.

వివరాలు 2లో

### ఇజ్రాయెల్‌పై 250 రాకెట్స్

## ప్రయోగించిన హెజ్బొల్లా..

### ఇజ్రాయెల్, గాజా మధ్య బాంబుల మోత

**గాజా, నవంబర్26తెలుగు వెలుగు:**



ఇజ్రాయెల్, హెజ్బొల్లా మధ్య యుద్ధం తారాస్థాయికి చేరింది. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఇజ్రాయెల్, గాజా మధ్య బాంబుల మోత మోగుతోంది. తాజాగా హెజ్బొల్లా మిలిటెంట్ సంస్థ ఇజ్రాయెల్‌పై రాకెట్స్ వర్షం కురిపించింది. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 250 రాకెట్స్‌ను ఇజ్రాయెల్‌పైకి ఎక్కుపెట్టింది. హెజ్బొల్లా మిలిటెంట్ సంస్థ చరిత్రలో ఇదొక అతిపెద్ద దాడిగా ఆ సంస్థ ప్రకటించింది. ఇప్పటికే లెబనాన్ భూభాగంలోకి చొచ్చుకుపోయిన ఇజ్రాయెల్.. అక్కడ వరుస దాడులతో హమాస్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టింది. హమాస్ అనుబంధ సంస్థ అయిన హెజ్బొల్లాను కూడా అంతమొందించేందుకు ఇజ్రాయెల్ కంకణం కట్టుకున్నట్లు యుద్ధం చేస్తోంది. అందులో భాగంగానే హెజ్బొల్లా మిలిటెంట్స్‌కు గట్టి పట్టున్న దక్షిణ బేరూట్‌పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో డజన్ల కొద్ది పౌరులు చనిపోయారు. భారీ అంతస్తుల భవనాలు నేలకూలాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారి సంఖ్య ఎంతో కూడా కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. హెజ్బొల్లాకు స్థావరాలు లేకుండా చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ చేసిన ఈ దాడికి హెజ్బొల్లా ప్రతీకారంతో రగిలిపోయింది. ఇక సమయం వృథా చేసి లాభం లేదనే నిర్ణయానికొచ్చిన హెజ్బొల్లా మిలిటెంట్స్... ఈసారి గోడౌన్లోంచి రాకెట్స్ బయటికి తీశారు.

వివరాలు 12లో



## మాగనూరు స్కూళ్లో వికటించిన మధ్యాహ్న భోజనం

### 21మంది విద్యార్థులకు అస్వస్థత..

### వారం రోజుల్లో వరుసగా రెండో ఘటన

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**నారాయణపేట,నవంబర్26 తెలుగు వెలుగు:**

నారాయణపేట జిల్లా మాగనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మరోసారి మధ్యాహ్న భోజనం వికటించి 21 మంది. విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులు రోజు మాదిరిగానే మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం తిన్న తర్వాత 21 మంది విద్యార్థులు అస్వస్థతకు గురవడంతో వెంటనే వారిని మాగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గత బుధవారం ఇదే పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.

వివరాలు 2లో



### జర్నలిస్టులకు

## ఇల్లస్థలాల వ్యవహారం

### కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలకులదే పాపం

### మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,నవంబర్26తెలుగు వెలుగు:**

జేఎన్‌జే జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధాకరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.

వివరాలు 2లో

తెలుగు-వెలుగు

# సంపాదకీయం

### ఇందుగలడు..అందు లేడని లేదు..

## సర్వం అదానీ!

రాజకీయంగా దేశంలో రెండవ అతి పెద్ద రాష్ట్రం మహారాష్ట్రలో భారీ విజయ సాధించటంతో భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఆనందోత్సహాలు జరుపుకుంటున్నాయి. ఇదే సమయంలో కేంద్రంలోని అధికార పార్టీకి అదానీ వ్యవహారం తల నొప్పిగా మారింది. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీకి గత కొన్నేళ్లుగా అదానీ విషయంలో ప్రతిపక్షాల నుంచి అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇప్పుడు అమెరికాలో గౌతమ్ అదానీపై క్రిమినల్ కేసు నమోదు కావటంతో ఇక్కడ ప్రధానీ మోడీ పరిస్థితి ఇరకాటంలో పడ్డట్టైంది. పార్లమెంటు శీతాకాల సమావేశాల తొలిరోజే ఉభయసభల్లో గందరగోళం చెలరేగింది. దీనిపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ద్వారా విచారణ జరిపించాలని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.

పార్లమెంటులో దీనిపై చర్చకు ప్రభుత్వం భయపడుతోందని విమర్శించింది. ఈ గందరగోళం మధ్య ఉభయ సభలు వాయిదాపడ్డాయి, తగిన వివరణ వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. అదానీ విషయంలో ప్రభుత్వ తీరును ఆప్, తృణమూల్ కాంగ్రెస్ వంటి ఇతర పార్టీల ఎంపీలూ తప్పుబట్టారు.

అదానీ కంపెనీలు కేంద్ర బిందువుగా గత నాలుగైదు రోజులుగా దేశవ్యాప్తంగా దుమారం రేగుతున్న విషయం తెలిసిందే. ఇక, రెండు తెలుగు రాష్ట్రాలలోనూ రాజకీయం అదానీ వ్యవహారం చుట్టే నడుస్తోంది. ఏపీ, తెలంగాణలో ఇప్పుడు ఈ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా పత్రికా సమావేశంలో.. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం విరాళం సేకరించడంపై కొందరు పాత్రికేయులు రాహుల్‌గాంధీని అడిగారు. ఒకపక్క సీఎం రేవంత్‌రెడ్డి విరాళాలు సేకరిస్తుంటే.. మరోపక్క మీరు ఎలా అదానీ తప్పులను ప్రశ్నిస్తారని రాహుల్ వద్ద ప్రస్తావించారు. ఇది తెలంగాణలో చర్చనీయమైంది. అదానీ విషయంలో తను గతంలోనే నేను వివరణ ఇచ్చానని... రాహుల్ కూడా అదానీపై తన పోరాటాన్ని విస్పష్టంగా ప్రజలకు వెల్లడించారని సీఎం రేవంత్ రెడ్డి చెబుతూ వస్తున్నారు. చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఏదైనా అంశంలో టెండర్లు పిలిస్తే.. అదానీనే కాదు.. అంబానీ, టాటా, బిర్లా వంటి వారు ఎవరైనాసరే.. నిబంధనల ప్రకారం ఆ టెండర్లను దక్కించుకుంటే.. వారికి రాజ్యాంగబద్ధమైన రక్షణ ఉంటుందని, వారు పెట్టుబడులు పెట్టడానికి అవకాశం ఉంటుందని రాహుల్‌గాంధీ స్పష్టంగా వివరించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ పదే పదే అదానీ విరాళం వ్యవహారాన్ని ప్రస్తావిస్తోంది.

దీంతో సీఎం రేవంత్ రెడ్డీ గులాబీ నేతలపై ఎదురుదాడికి దిగారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అదానీ సంస్థలతో చేసుకున్న ఒప్పందాలు చాలానే ఉన్నాయని గుర్తుచేస్తున్నారు. అంతే కాదు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'కి అదానీ గ్రూప్ ఇస్తాన న్న రూ.100 కోట్ల విరాళాన్ని తెలంగాణ ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా లేదని సీఎం ప్రకటించారు. పక్క రాష్ట్రాలు, దేశాల్లో అదానీ గ్రూప్ కంపెనీల విషయంలో జరుగుతున్నవివాదానికి.. తెలంగాణ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు. క, పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో కూడా అదానీ–జగన్ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. ఈ వ్యవహారంపై అధికార టీడీపీ ఎలా వ్యవహరిస్తుంది అనేది ఆసక్తిని కలిగిస్తోంది. రాష్ట్రంలో జగన్ రాజకీయ ప్రత్యర్థి కాగా..కేంద్రంలో బీజేపీ మిత్రపక్షంగా ఉంది. మెడీ, అదానీ అత్యంత సన్నిహితులు అనే విషయం

బహిరంగ రహస్యమే. ఇప్పుడు దీనిపై పార్లమెంట్లో టీడీపీ ఎలా వ్యవహరిస్తుందో చూడాల్సి వుంది. కాగా. అదానీతో ఒప్పందానికి సంబంధించి జగన్‌మోహన్‌రెడ్డి తేలుకుట్టిన దొంగలా వ్యవహరిస్తున్నారని లెఫ్ట్ పార్టీలు మండిపడుతున్నాయి. ఈ ఒప్పందం వల్ల రాష్ట్ర ప్రజలపై రూ. లక్ష కోట్ల భారం పడుతుందని విమర్శిస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉండగా దీనిపై విమర్శలు చేసిన తెదేపా నాయకులు ఇప్పుడు నోరెత్తకపోవటం విచిత్రంగా ఉంది. ఒప్పందంలో రూ. 2,029 కోట్ల అవినీతి ఉందని, అందులో రూ. 1,757 కోట్లు జగన్‌కు అందినట్లు అమెరికా న్యాయవిభాగం తేల్చిన విషయం తెలిసిందే. యూనిట్ రూ. 1.99కు వచ్చే విద్యుత్తును రూ. 2.49 చొప్పున కొనడానికి ఎందుకు ఒప్పందం చేసుకున్నారనేది ఆరోపణ. టీడీపీ సర్కార్ జగన్‌పై కనీస విచారణకు

సిద్ధపడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు మౌనం వీడి జగన్‌పై చర్యలు తీసుకోవాలి.

మరోవైపు, అదానీ కేసులో ఇప్పుడు మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. గౌతమ్ అదానీతో పాటు ఆయన సోదరుడి కుమారుడు సాగర్ అదానీకి యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (యూఎస్ ఎస్ఈసీ) సమన్లు జారీ చేసింది. సౌర విద్యుత్ కాంట్రాక్టులను పొందడానికి రూ.2,200 కోట్లు లంచం ఇచ్చారన్న ఆరోపణలపై తమకు వివరణ ఇవ్వాలని కోరింది. 21 రోజుల లోపు సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసింది.నోటీసులకు స్పందించకపోతే తీర్పు వ్యతిరేకంగా వెలువడుతుందని యూఎస్ ఎస్ఈసీ హెచ్చరించింది. అదానీ వ్యవహారంలో ఆరోపణలు రుజువైతే..ఇటు ప్రజాకోర్టులో కూడాచాలా మందికి శిక్షలు తప్పవు!!

# తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. వరంగల్‌తోపాటు మరో మూడు.. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తమను కోరారన్నారు. అయితే పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో ఫీజిబిలిటీ స్టడీ చేయాల్సి ఉందన్నారు. అందుకు సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే.. అనంతరం భూసేకరణకు వెళ్ల వచ్చని ఆయన చెప్పారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం మాత్రం రక్షణ శాఖ పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఆ శాఖ నుంచి అనుమతి వస్తే.. ఆదిలాబాద్‌లో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అదీకాక ఆదిలాబాద్‌కు ఓ వైపు ఛత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్రలు సరిహద్దులు ఉన్నాయన్నారు. దీంతో ఆ దరిదాపుల్లో విమానాశ్రయం లేదని గుర్తు చేశారు. అక్కడ విమానాశ్రయం ఏర్పాటు చేస్తే చాలా మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. మరోవైపు వరంగల్ విమానాశ్రయం విషయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా వ్యవహరిస్తూ.. భూసేకరణకు ఇప్పటికే సర్క్యులర్ సైతం జారీ చేసిందని ఆయన వివరించారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా వరంగల్‌లో విమానాశ్రయాన్ని నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. ఢిల్లీ పర్యటన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా గడుపుతున్నారు. మంగళవారం ఉదయం కేంద్ర పౌర విమానాయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. అంతకుముందు పౌర విమానయాన శాఖ మంత్రి కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయడంతో.. ఆయనకు ఎదురేగి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇద్దరు ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత తన కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలను కేంద్ర మంత్రి శాలువాలతో సత్కరించి.. తిరుమల శ్రీవారి ప్రతిమలను వారికి అందజేశారు. అనంతరం వారు.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతోపాటు ఆ శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.తెలంగాణలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటుకు అనుమతితోపాటు వరంగల్ విమానాశ్రయం అంశాలపై వారు కులంకుషంగా చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులను సైతం సీఎం రేవంత్ రెడ్డి కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు,నిధులు తదితర అంశాలను ఈ సందర్భంగా వారితో సీఎం చర్చించనున్నారు.

# మేము ఎవరి కాళ్లు ఒత్తలేదు

మొదటి పేజీ తరువాయి

కొండారెడ్డిపల్లిలో నీ కోసం పనిచేసిన మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు కారణమయ్యావన్నారు. మరి నువ్వు శాడిస్ట్ వా అని నిలదీశారు. నువ్వు తప్పు చేసి మా మీద రుద్దే ప్రయత్నం చేస్తున్న శాడిస్ట్ ముఖ్యమంత్రివని ఫైరయ్యారు. ఏం చేస్తావో చేసుకో, తాము నీకు భయపడేవాళ్ల కాదన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. 'మృత్యువుతో పోరాడి చనిపోయిన శైలజకు సంతాపం తెలిపారు. గురుకులాల్లో చనిపోయిన 48 మంది విద్యార్థుల మృతిబాధాకరమని పేర్కొన్నారు. గురుకులాల్లో పరిస్థితులపై రేవంత్ ఇప్పటివరకు సమీక్ష జరపలేదని, ఆందోళనలో ఉన్న లక్షలాది మంది గురుకుల విద్యార్థుల కుటుంబాల తరపున రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని తప్పకుండా నిలదీస్తాం, చీల్చి చెండాడుతామని హెచ్చరించారు. రాహుల్ తిట్టినందుకు రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడని, చిట్టినాయుడికి చిప్ దొబ్బినట్లు అనిపిసుందని ఎద్దేవా చేశారు. అదానీతో బీఆర్ఎస్ అనుబంధం ఉందని రేవంత్ ఆరోపించాడని, జాతీయ రహదారుల ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందా?. రక్షణ శాఖ ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉంటాయా?. ఎంపీగా పనిచేసినోడికి ఈ మాత్రం తెలియదా?. 700 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్ల ప్రాజెక్టు కూడా కేంద్రానిదేనని తెలిపారు. డ్రైపోర్ట్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తారని, కేంద్రం అనుమతి ఇస్తే డ్రైపోర్టు నిర్మాణం జరుగుతుందన్నారు. మైక్రోసాఫ్ట్ నుంచి రెండు దశల్లో ఒకసారి రూ. 15 వేల కోట్లు. రెండోసారి రూ. 16 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని గుర్తు చేశారు. కానీ ఈ ముఖ్యమంత్రి మాత్రం అది అదానీ డేటా సెంటర్ అని రిలీజ్ చేశాడన్నారు. మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ పెట్టుబడిని అదానీ డేటా సెంటర్ అని తప్పుడు ప్రచారం చేశారు. నీకు సబ్జెక్ట్ తెలియక ఏదీ పడితే అది మాట్లాడితే రాష్ట్ర గౌరవం మంటకలుస్తుంది. గతంలో కూడా విప్రో ఛైర్మన్ సత్య నాదెళ్ల అంటూ నవ్వుల పాలు అయ్యావని కేటీఆర్ అన్నారు. మైక్రోసాఫ్ట్ వచ్చాక ఆమెజాన్ వచ్చిందని, ఆమెజాన్ రూ. 36 వేల కోట్లు పెట్టుబడులు పెట్టిందని అన్నారు. మొత్తం రూ. 67 వేల కోట్ల విదేశీ పెట్టుబడులను మేము తీసుకొస్తే నేను అదానీని కలిశాను అని ఫోటో రిలీజ్ చేశాడన్నారు. బరాబర్ దావోస్‌లో కలిశానని, ఆ ఫోటోను నేనే నా ట్విట్టర్‌లో పెట్టాను. నీలాగా ఇంటికి పిలిపించుకుని నాలుగు గంటలు రహస్యంగా కలవలేదు, కోహినూర్ హోటల్‌లో కాళ్లు పట్టుకోలేదు. నాకు నీలాగా లుచ్చా పనులు చేసే అలవాటు లేదు. ఏదీ చేసిన బజాప్తా చేస్తా. అదానీ మేము అసలు ఎంకరేజ్ చేయలేదు. నీ లెక్క లుచ్చా పనులు చేసే.. ఆయన కాళు ఒత్తుకుంటూ ఉండే అలవాటు నాది కాదు. ఫ్రస్టేషన్‌లో నన్ను తిడుతున్నావ్ సరే నాకు ఏమీ ఫరక్ పడదు. ప్రశ్నిస్తే నేను సైకోనా?. కొండారెడ్డి పల్లిలో నీ కోసం పనిచేసిన మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు కారణమయ్యావ్. మరి నువ్వు శాడిస్ట్ వా?. నువ్వు తప్పు చేసి మా మీద రుద్దే ప్రయత్నం చేస్తున్న శాడిస్ట్ ముఖ్యమంత్రివి. ఏం చేస్తావో చేసుకో. నీకు భయపడేవాళ్ల కాదు మేము. కొడంగల్‌లో వృద్ధుడైన సాయిరెడ్డి అనే మాజీ సర్పంచ్‌ని వేధించారు. సాయిరెడ్డి ఇంటిముందు గోడ కడితే బాధతో ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. శైలజ కుటుంబానికి పరామర్శకు వెళ్తామంటే మా ఎమ్మెల్యే లక్ష్మిని అడ్డుకున్నారు. కొడంగల్‌లో 9 మిలియన్ మెట్రిక్ టన్నుల సిమెంట్ ఫ్యాక్టరీ పెడతారట. రామన్నపేటలో ప్రజలు తిరగబడితే కొడంగల్‌లో సిమెంట్ ఫ్యాక్టరీ పెడుతున్నారు. అదానీ, అల్లుడు, అన్నలు, బావమరిది కోసం రేవంత్ పనిచేస్తున్నారు. అదానీ గత నెల 14న రేవంత్‌కు చెక్ ఇచ్చాడు. ఇంతవరకు ఆ చెక్ ఎందుకు క్యాష్ చేయలేదు?. అదానీ గజదొంగ అని మొన్న ముంబైలో రేవంత్ మాట్లాడారు. అదానీ గురించి నిన్ననే తెలిసిందని రేవంత్ సుద్దపూస మాటలు మాట్లాడుతున్నారు. అదానీతో రూ.12,400 కోట్ల ఒప్పందాలు ఎందుకు రద్దు చేయడం లేదు. వంద కోట్లు వెనక్కి ఇచ్చి వేల కోట్లు నొక్కేసే కుట్రలు చేస్తున్నారు. గతంలో అదానీ ఆఫర్‌ను కేసీఆర్ తిరస్కరించారు.

### ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని

# పూర్తిగా చదవలేదు

మొదటి పేజీ తరువాయి

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందని, కులగణన అనేది సమాజానికి మెగా హెల్త్ చెకప్ లాంటిందని ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించేది గాంధీ కుటుంబం మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. మేం అంతా ఆ కుటుంబం వైపు మద్దతుగా ఉన్నామన్నారు.

### పరామర్శించటానికి వెళ్తే

# అడ్డుకుంటారా : ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజీ తరువాయి

ఫుడ్ పాయిజన్‌తో మరణించిన వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ స్వగ్రామం బాదాలో పోలీసులు భారీగా మోహరించారు. శైలజ మృతదేహం ఆసిఫాబాద్ జిల్లా బాదా గ్రామానికి చేరుకున్నది. దీంతో ఆమె బంధువుల, గ్రామస్తులు అంబులెన్స్‌ను చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేశారు. ఆమె డెడ్‌బాడీని అందులోని నుంచి దించకుండా అడ్డుకున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు వారందరిని అదుపులోకి తీసుకున్నారు. గ్రామాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని అడుగడుగునా మోహరించారు. గ్రామంలోకి ఇతరులు ఎవరూ రాకుండా పికెటింగ్ ఏర్పాటు చేశారు. సరైన ధృవపత్రాలు చూపిన తర్వాతే గ్రామానికి అనుమతిస్తున్నారు. మీడియాపై ఆంక్షలు విధించారు.

# జర్నలిస్టులకు ఇళ్లస్థలాల వ్యవహారం

మొదటి పేజీ తరువాయి

ఈ విషయంపై మంగళవారం హైదరాబాద్‌లో బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును గౌరవించాచాల్సిందేనని స్పష్టం చేశారు. అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కకపోవడానికి పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే ప్రధాన కారణమని విమర్శించారు. 7 ఏళ్ల క్రితం పుస్తెలు తాకట్టు పెట్టి, అప్పు చేసి ఒక్కో జర్నలిస్టు రూ.2 లక్షల చొప్పున రూ.12 కోట్లు పోగు చేసి ప్రభుత్వానికి చెల్లించి జేఎన్‌జే హౌసింగ్ సొసైటీ పేరుతో స్థలాలు దక్కించుకున్నారని గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఏదో ఒకసాకు చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేతికి అందించకుండా తీవ్రమైన అన్యాయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరంగా ఉన్నాయని వాపోయారు. ఇండ్ల స్థలాలడిగితే లాఠీలతో కొట్టించారని ఆక్షేపించారు. ప్రశ్నించే జర్నలిస్టులను వారి వృత్తిలో కొనసాగకుండా అడుగడుగునా అవమానించిన ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని బండి సంజయ్ గుర్తుచేశారు. 'బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్య ఫలితమే నేటి సుప్రీంకోర్టు తీర్పు. ఈ రెండు పార్టీలు జర్నలిస్టులను రోడ్డు పాల్జేయడమే కాకుండా చేతికి వస్తుందని వేయికళ్లతో ఎదురు చూసిన ఇండ్ల స్థలాలను చేతికి అందకుండా చేశాయి. జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకున్నాయి. సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టు కుటుంబాల బాధ వర్ణణాతీతం. అసలు జర్నలిస్టులు చేసిన తప్పేమిటి. ఈ రెండు పార్టీలకు జర్నలిస్టులపై ఎందుకంత కక్ష. పైసాపైసా కూడబెట్టి డబ్బులు చెల్లించినా ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా 17 ఏళ్లు జాప్యం చేస్తారా. నేటి సమాజంలో జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి. చాలీచాలని జీతాలతో బతుకీడుస్తున్నారు. అయినా తమ వార్తలతో నిరంతరం సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు అహర్నిశలు తపన పడతున్నారు. ప్రభుత్వం వాళ్లకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అన్యాయం చేస్తోంది. వాళ్లకు హెల్త్ కార్డులు కూడా పనిచేయడం లేదు. ఉండటానికి ఇండ్లు లేక అ÷–దదె కట్టలేక, పిల్లల ఫీజులు కూడా చెల్లించే స్థోమత లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కుటుంబం కంటే సమాజాన్ని చైతన్యవంతం చేయడమే ప్రధానమని నమ్మి జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూసి ఎంతోమంది జర్నలిస్టులు అసువులు బాశారు. జర్నలిస్టులను ఆదుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తీవ్రంగా విఫలమయ్యాయి' అని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.'ఇకనైనా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు బాధాకరమే అయినప్పటికీ ప్రభుత్వం తనకున్న విచక్షణ అధికారాలను ఉపయోగించి జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలి. అలాగే గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఇండ్లులేని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ పక్షాన పూర్తిగా సహకరించేందుకు సిద్ధం. అలాగాకుండా ఇండ్ల స్థలాలివ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తే తాము చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. జర్నలిస్టులతో కలిసి మహోద్యమానికి కార్యాచరణ రూపొందిస్తాం. బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పట్టిస్తాం. అదే సమయంలో జర్నలిస్టులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బీజేపీ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్‌లోని జేఎన్జే హౌసింగ్ సొసైటీ జర్నలిస్టులతోపాటు రాష్ట్రంలోని అర్హులైన విలేకరులందరికీ ఇండ్లను కేటాయిస్తాం' అని బండి సంజయ్ హామీ ఇచ్చారు.

# యాదగిరిగుట్టలో డ్రగ్స్ కలకలం

**యాదగిరిగుట్ట, నవంబర్26 తెలుగు వెలుగు:**

డ్రగ్స్ మహమ్మారి ఇప్పుడు యాదగిరిగుట్టను కూడా తాకింది. ఎవ్వరూ ఊహించని విధంగా యాదగిరిగుట్ట మండలం రామాజీపేట యాదాద్రి లైఫ్ సైన్సెస్ కెమికల్ ఫ్యాక్టరీలో భారీగా డ్రగ్స్ తయారు చేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. పోలీసుల అదుపులో ఆరుగురు నిందితుల ఉన్నట్లు సమాచారం.యాదగిరిగుట్ట నుండి హైదరాబాద్ తరలిస్తుండగా భువనగిరి మండలం గూడూరు టోల్ గేట్ వద్ద పోలీసులకు పట్టుబడ్డ డ్రగ్స్ ముఠా సభ్యులు. గతకొంత కాలంగా గుట్టు చప్పుడు కాకుండా ఎపిడ్రిన్ అనే డ్రగ్ తయారీ చేస్తున్నట్లు సమాచారం.యాదగిరిగుట్ట కేంద్రంగా తయారు చేస్తున్న ఈ డ్రగ్ నీ హైదరాబాద్, ముంబై తరలిస్తున్నట్లు తెలుస్తోంది. నిన్నటి నుండి యాదాద్రి భువనగిరి డిసిపి ఆధ్వర్యంలో సోదాలు కొనసాగుతున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### మాగనూరు స్కూల్లో

# వికటించిన మధ్యాహ్న భోజనం

మొదటి పేజీ తరువాయి

ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనకు కారణాలపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో మురళీధర్‌రెడ్డి, భోజన నిర్వహణ ఇన్‌ఛార్జి హెచ్‌ఎం బాపురెడ్డిలను సస్పెండ్ చేస్తూ పాఠశాల విద్యా సంచాలకుడు ఈవీ నర్సింహారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఆ పాఠశాల మధ్యాహ్న భోజన ఏజెన్సీని రద్దు చేశారు. ఆ ఘటన మరువక ముందే మరో 21 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలు కావడం గమనార్హం. నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరోసారి ఫుడ్‌పాయిజన్ జరగడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. ఫుడ్‌పాయిజన్ జరిగి 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై పది రోజులు కూడా గడవకముందే మళ్లీ ఫుడ్‌పాయిజన్ జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరోసారి ఫుడ్‌పాయిజన్ జరగడంపై హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. ఫుడ్‌పాయిజన్ జరిగి 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై పది రోజులు కూడా గడవకముందే మళ్లీ ఫుడ్‌పాయిజన్ జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాంతులు, కడుపునొప్పితో 30 మంది విద్యార్థులు జిల్లా దవాఖానాలో చేరిన దుస్థితి నెలకొందని అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నా, ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా కనీస చర్యలకు ఉపక్రమించడం లేదని విమర్శించారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలే అయ్యాయని అన్నారు. మాటలే తప్ప చేతలు లేని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలవ్వాలని.. ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలని ప్రశ్నించారు.

# సన్నాలు పండించిన ప్రతి రైతుకు ఎకరాకు 10-15 వేల రూపాయలు బోనస్ ఇస్తున్నాం..

## 22లక్షల మంది రైతులను రుణ విముక్తి చేశామని మీకు కడుపుమంటనా?







**ఫెడరల్ స్ఫూర్తి నీరుగార్చింది కేసీఆర్ కాదా ?**

**వెనుకబడిన ప్రాంతంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించ కూడదా?**

**సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ అభివృద్ధి చెందితే తెలంగాణ రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందినట్లు ఎట్లవుతుంది?**

**మొదటి సంవత్సరం మీ పాలన మా పాలన బేరీజు వేసుకోండి...**

**అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నారు : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి మహబూబ్ నగర్**

అభివృద్ధి ని చూసి ఓర్వలేక కేటిఆర్ ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే లియెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం గాంధీ భవన్ లో మక్తల్ ఎమ్మెల్యే శ్రీ వాకిటి శ్రీహరి ముదిరాజ్ గారితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ ఈ మూడు నగరాలు అభివృద్ధి చెందినంత మాత్రాన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిననట్లా అని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు 14 ఎమ్మెల్యేలకు గాను 12 మందిని గెలిపించి, మా ప్రాంతపు బిడ్డను ముఖ్యమంత్రిని చేస్తే , ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని మక్తల్, గద్వాల్, నారాయణపేట అలాగే మెదక్ లోని నారాయణఖేడ్ లాంటి ప్రాంతాల్లో ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయకూడదా అని కేటిఆర్ ను సూటిగా ప్రశ్నించారు. కొడంగల్ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ ప్రాంతపు బిడ్డ గా అక్కడ కొన్ని కంపెనీలు ఏర్పాటు చేసి ఆ ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ ఏరియా గా అభివృద్ధి చేసి మా బిడ్డలకు ఉద్యోగాలు కల్పించుటకు , 1300 ఎకరాలను రైతుల నుంచి సేకరించేందుకు జిల్లా అధికారులు, కలెక్టర్ పోతే కుట్రలు చేసి జిల్లా కలెక్టర్ పైన దాడి చేయడం నిజం కాదా అని ఆయన మండిపడ్డారు. రాజకీయంగా మరీ ఇంత దిగజారాల కేటిఆర్ అని అన్నారు. సిరిసిల్ల , సిద్దిపేట, గజ్వేల్ లో ఎన్ని వందల వేల కంపెనీలు తెచ్చారో మాకు తెలుసు అని, అప్పుడు అక్కడి రైతుల నుంచి భూములు మీరు సేకరించకుండానే, కంపెనీలు ఏర్పాటు చేశారా అని, వెనుకబడిన మహబూబ్ నగర్ లో కూడా ఉద్యోగ కల్పన జరగవద్దా, వెనక బడిన ఈ మహబూబ్ నగర్ ప్రాంతం ప్రజలు ఇంకా దుబాయ్ లాంటి ప్రాంతాలకే వలసపోవా అని ఆయన ప్రశ్నించారు. రైతులతో మాట్లాడి భూములు సేకరణ చేపట్టి, మా ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తుంటే, కేటిఆర్ మాత్రం రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేయాలని కుట్రలు పన్నుతున్నారని అసహనం వ్యక్తం చేశారు.తన తండ్రిని కాదని, కేటిఆర్ తానే ప్రతిపక్ష నాయకుడునీ పరిచయం చేసుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. బుల్లెట్ ట్రైన్ లాగా దూసుకుపోతే, ఎక్కడో ఒక దగ్గర బొక్క బోర్లా పడ్తావని హితబోధ చేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా, తెలంగాణ రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి, తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల రాజ్యాంగం అమలు చేశారని, రాష్ట్ర భవిష్యత్తు ను గంగలో ముంచారని, దేశ ప్రధాని రాష్ట్రానికి వస్తే కూడా ముఖ్యమంత్రి గా నాడు కేసిఆర్ ఏనాడు కలిసిన పాపాన పోలేదని ఆయన దుయ్యబట్టారు. కానీ, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫెడరల్ స్ఫూర్తి ని తూచ తప్పకుండా పాటిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి బీజం వేస్తున్నారని అన్నారు. 2016-2017 నాటి నుంచి విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు పెంచలేదని , కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 10 నెలలోపు హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు భారీగా పెంచామని ఆయన స్పష్టం చేశారు. ఎస్సి ఎస్టీ బీసీ గురుకులాలకు పదేండ్ల లో స్వంత భవనాలు లేకపోవడం దురదృష్టకరమని, వచ్చే రెండు సంవత్సరాల్లో స్వంత భవనాలు నిర్మించుకుంటామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దృష్ట్యా ఎవరైనా మన రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి వేస్తే స్వాగతిస్థామని తెలిపారు.మీ హాయాంలో 2023 నందు 17 జిల్లాలో కేవలం 4555 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే, మేము 25 జిల్లాలో 7411 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం అంటే మీకంటే మేము రైతులకు మేలు చేస్తున్నట్టే కదా ? ఇప్పటికి అనుకున్న టార్గెట్ ప్రకారం ప్రతి గింజను రైతుల నుంచి కొనుగోలు చేస్తామని, ఇచ్చిన మాట ప్రకారం సన్నాలకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం వల్ల ప్రతి రైతుకు ఎకరాకు సుమారు 10 నుంచి 15 వేల రూపాయలకు తగ్గకుండా లాభం లభించింది అని, 18 వేల కోట్లతో, ఏకకాలంలో 22 లక్షలమంది రైతులను రుణ విముక్తులను చేసిన ఘనత మా రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో లోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఘనత కాదా కేటిఆర్ అని అన్నారు. హాస్టల్ లో విద్యను అభ్యసించే పేద వర్గాల పిల్లలకు సన్న బియ్యం తో భోజనం అందించానే ఉద్దేశం తో , రైతుల కు ప్రోత్సహించి, ఎక్కువ సన్నాలను రైతులు పండించేందుకు వారికి ఇది భరోసా కాదా అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మీద అక్కసు కక్కుకోవడం కాదు, మీ పదేళ్ల పాలన కంటే మా పది నెలల పాలనే అద్భుతంగా ఉందని రైతులు పండుగ చేసుకుంటున్నారని, అందుకే ఈనెల 30 న లక్షలాది మంది రైతులతో మహబూబ్ నగర్ లో రైతు పండుగ జరుపుకుంటున్నామని అన్నారు.

# ఇదేనా ఇందిరమ్మ రాజ్యం.. ప్రజా పాలనా అంటే?: కేటీఆర్

**పోలీసు బందో బస్తు మధ్య మాజీ సర్పంచ్ పాంకుంట్ల సాయిరెడ్డి అంతిమయాత్ర**

**ఆఖరికి అంతిమయాత్రపై కూడా ఆంక్షలు విధించారంటూ కేటీఆర్ మండిపాటు**

**'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి విసుర్లు**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లికి చెందిన మాజీ సర్పంచ్ పాంకుంట్ల సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకోగా, ఆయన అంతిమయాత్ర సోమవారం జరిగింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఈ అంతిమయాత్రం సాగింది. అంతిమయాత్రపై కూడా ఆంక్షలు విధించారంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా నిప్పులు చెరిగారు.ఇదేనా ఇందిరమ్మ రాజ్యం.. ప్రజా పాలనా అంటే? అని నిలదీశారు. ఒక మాజీ సర్పంచ్, 85 ఏళ్ల పెద్ద మనిషి ఇంటికి అడ్డంగా గోడ కట్టి తొవ్వ లేకుండా చేశారు. ఎంతో క్షోభ పెట్టి, ఆత్మహత్య చేసుకునే దుస్థితిలోకి నెట్టారు. ఆఖరికి అంతిమ యాత్రకు కూడా ఆంక్షలు పెట్టడం ఏంటి? అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



# జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఎమ్మెల్సీ ఆకస్మిక తనిఖీ

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 26**

రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో గల జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను మంగళవారం రోజు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని వంటశాలను పరిశీలించారు.కిచెన్ ( వంటశాల ) చూస్తుండగా క్వాంటిటీ లేని వంటలు,నాణ్యత లోపం, అన్నం ఉడకకా బియ్యం లాగా,పెరుగు,పప్పు, సాంబారు క్వాంటిటి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడారు.విద్యతో పాటు, అన్ని సౌకర్యాలు బాగున్నాయి,మరుగుదొడ్ల సౌకర్యం బాగుంది అని తెలిపారు.పప్పు,సాంబారు నాణ్యత లేదు,వారానికి 5 గుడ్లు ఇవ్వాల్సింది,గత వారం రోజుల నుండి గుడ్లు ఇవ్వలేదని,నిన్న గుడ్డు పెట్టారని విద్యార్థులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి తెలిపారు.ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ నేను కిచెన్ లో పరిశీలించి మీ దగ్గరకు వచ్చాను,నేను చూశానని విద్యార్థులకు తెలిపారు.టిఫిన్ ఏమి ఇస్తున్నారు.మాంసం,గుడ్లు ఎన్ని సార్లు ఇస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పిల్లలు ఈ నెలలో ఒకే సారి మాంసం ఇచ్చారు వారం క్రితం గుడ్డు ఇస్తే మళ్ళీ నిన్న ఇచ్చారు అని తెలిపారు.ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విద్యార్థులతో మెను ప్రకారం వారానికి 2 సార్లు మాంసం, 5 సార్లు గుడ్లు ఇవ్వాలి మీకు ఇస్తున్నార అని అడిగారు.విద్యార్థులు ఇవ్వడం లేదు అని చెప్పడంతో,కాంట్రాక్టర్ మరియు సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి పిల్లలకు భోజనానికి డబ్బు వెచ్చిస్తుంటే దానిలో మీరు కోత పెడుతున్నారు.పాల నుండి మొదలుపెడితే ఏది పిల్లలకు సరైన క్వాంటిటి,క్వాలిటీ అందించడం లేదని.జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తానని,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా చేస్తానని విద్యార్థులకు తెలిపారు.సమస్య తెలుసుకొని పాఠశాలలో పర్యటించి విద్యార్థుల సమస్యని పరిష్కరిస్తున్నందుకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



# అదానీ అంశంపై కేంద్రం ఏం చేయబోతోంది - స్పందనేది ?

**తెలుగు వెలుగు ప్రతినిధి**

విద్యుత్ ఒప్పందాల విషయంలో లంచాలు ఇచ్చినట్లుగా అమెరికా దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయి. ఆ వ్యవహారం మొత్తం భారత్‌లోనే జరిగింది. ఈ అంశంపై ఇంకా భారత ప్రభుత్వం అధికారికంగా స్పందించలేదు. వైట్ హౌస్ స్పందించింది. దర్యాప్తు సంస్థలు ఖచ్చితమైన సమాచారంతోనే ముందుకెళ్తాయని.. ఇలాంటి పరిస్థితుల్ని రెండు దేశాలు సమర్థంగా ఎదుర్కొంటాయని ప్రకటించింది. కానీ భారత్ వైపు నుంచి అలాంటి స్పందన రాలేదు. ఆ కేసు విషయంలో ఏం చేస్తారో స్పష్టత లేదు.

**అమెరికా కేసుపై ఇప్పటి వరకూ స్పందించని కేంద్రం**


అదానీ తనపై..తన కంపెనీపై వచ్చిన ఆరోపణల్ని తిరస్కరించారు. కానీ అమెరికా న్యాయస్థానాల నుంచి ఆయన తప్పించుకోవడం అంత తేలిక కాదు. భారత్ %-% అమెరికా మధ్య నేరస్తుల అప్పగింత ఒప్పందం ఉంది. అయితే అదానీని అంత తేలికగా అప్పగించే అవకాశాలు లేవు. మామూలుగా అయితే ఇంత తీవ్రమైన అవినీతి కేసు బయటపడినప్పుడు అమెరికా దగ్గర ఆధారాలు తీసుకుని దర్యాప్తు చేస్తామని.. అవినీతికి పాల్పడినవారిని వదిలే ప్రసక్తే లేదని ప్రకటన చేయాల్సి ఉంది. అలాంటి ప్రకటన చేయలేదు.

**నేరుగా అమెరికా ఎఫ్‌బీఐనే విచారణ - ఎదురుదాడి కూడా కష్టమే**

అదానీకి బీజేపీ పెద్దలు సన్నిహితులు అన్న ప్రచారం ఉంది. హిండెన్‌బెర్గ్ తో సహా ఎలాంటి వివాదాలు వచ్చినా వాటన్నింటినీ భారత్‌పై దాడిగానే వాదిస్తూ వచ్చారు. ఇప్పుడు కూడా అలా అసువుగా చెప్పేయవచ్చు కానీ..అటు వైపు నేరుగా ఇన్వాల్వ్ అయింది అమెరికా ఎఫ్‌బీఐ. తమ దేశంపై కుట్ర చేస్తున్నారని అమెరికాను అంత వేగంగా నిందించలేరు. అందుకే అదానీ విషయంలో ఎలా వ్యవహరించాలా అన్నదానిపై ఆలోచిస్తూ వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నారు.

**పార్లమెంట్‌లో ప్రకటన చేయక తప్పని పరిస్థితి!**

పార్లమెంట్ సమావేశాల్లో విపక్షాలు ఖచ్చితంగా ప్రశ్నిస్తాయి. అందులో సందేహం లేదు. సభను వాయిదా వేసి .. తప్పించుకుందామని కేంద్రం అనుకుంటే ప్రజల దృష్టిలో దోషిగా నిలబడతారు. ప్రతిపక్షం ఇప్పుడు బలంగా ఉంది. అదానీకి వ్యవహారంలో



విచారణ జరిపిస్తారా లేదా.. ఏకపక్షంగా మద్దతుగా ఉంటారా అన్నది పార్లమెంట్ సమావేశాల్లో తేలిపోయే అవకాశం ఉంది.

# నూతన బీటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నా

## ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి నవంబర్ 26**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలోని హరిజన వాడ కాలనిలో ఈరోజు నూతన బీటీ రోడ్డును సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుండి నుండి తడ్కల్ రోడ్డు వరకు మొత్తం 2కోట్ల 5లక్షల రూపాయల నిధులతో బీటీ రోడ్డు మంజూరు చేయించిన సందర్భంగా ఈరోజు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నా శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోడ్డును ఏర్పాట్లు చేయాలని గతంలో ఉన్నా ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా రోడ్డును బాగు చేయించలేదు ప్రజలు ఎన్నో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు అయినా గత ప్రభుత్వం లోని బిఆర్ఎస్ నాయకులు ఈ రోడ్డు గురుంచి గాని ఇక్కడి ప్రజల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు నేను ఎన్నికల సమయంలో రోడ్డు వేస్తానని మాట ఇచ్చిన ప్రకారం నేను గెలిచిన మొదటి సంవత్సరంలోనే శంకుస్థాపన చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మరియు రాకేష్ కుమార్ షేట్కర్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాధుల్ సాబ్ సిడిసీ చైర్మన్, దామా నాగన్న మాజీ ఎంపీపీ, సర్దార్ నాయక్ మాజీ జడ్పీటీసీ,వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్,పండరి రెడ్డి, బాబు పాటిల్,బసి రెడ్డి, కుర్తె శ్రీనివాస్ రెడ్డి, మాధవ రావు,మనోహర్, జ్ఞానేశ్వర్ పాటిల్,కాలే రాజు,గణేష్, విఠల్,మోగులప్ప,బాబు రావు,చంద్ర రెడ్డి,పల్లవి పరుశురాం,శివాజీ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మహిళలకు చట్టాల పైన అవగాహన సదస్సు

**ఉమ్మడి ఆదిలాబాద్ నవంబర్ 25 తెలుగు వెలుగు ప్రతినిధి**

కొమురం భీం జిల్లా జిల్లా ఎస్పీ డివి.శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు . ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణలో అసిఫాబాద్ డివిజన్ పరిధిలో జనకాపూర్ గౌట్ జూనియర్ కాలేజ్ లో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా షీటీం ఇంచార్జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మహిళలపై హింస , ఈవ్టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద ఫోన్ నంబర్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాందాస్ ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది, షీ టీం సభ్యులు సునీత మరియు శ్రీలత పాల్గొన్నారు.




# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నవంబర్ 26 తెలుగు వెలుగు**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం బీసీ సంక్షేమ సంఘం భవనంలో 26 నవంబర్ 1949, మన దేశ రాజ్యాంగం అందించిన రోజు, ఈ సందర్భంగా రాజ్యాంగ రూపకర్త భారత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించి స్మరించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ26.11.2024 రాజ్యాంగ దినోత్సవంలి మనకు దేశభక్తి, సమానత్వం, అంగీకారం మరియు ప్రగతికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ మహా సందర్భంలో, డాక్టర్ అంబేద్కర్ గొప్ప కృషిని గుర్తుచేసుకుంటూ, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు మరియు గొప్ప బాధ్యతలు ఉంటాయని మనం గుర్తించాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల జక్కన్న, రైతు సంఘ జిల్లా అధ్యక్షులు వైరాగడే మారుతి పటేల్, జిల్లా కార్యదర్శి మిట్ట తిరుపతి, మాలి సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు నాగోశే శంకర్, మాలి సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్నులే మారుతి పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగం పరిరక్షణతోనే దేశానికి భవిష్యత్తు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడిస్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమన్యాయాలను అందించిన రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్ 75 సంవత్సరాల రాజ్యాంగం ఆమోదం పొందినరోజుకిపునరంకితులమవుదాం.. శ్రేయోరాజ్యాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చిన మంత్రి కందుల దుర్గేష్అమరావతి: స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమన్యాయాలను అందించిన రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా దేశ ప్రజలందరికీ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ భారత రాజ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలోని 5వ బ్లాక్ లో ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవ వజ్రోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. అదే విధంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తో పాటు సహచర మంత్రులు, సీఎస్, శాఖాధిపతులు, ఉన్నతాధికారులు, రాష్ట్ర సచివాలయ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం పరిరక్షణతోనే దేశానికి భవిష్యత్తు ఉంటుందని, ఏ సమాజానికైనా, ఏ దేశానికైనా వారి రాజ్యాంగమే వారికి జీవధాతువులాంటిదని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ 1947 ఆగష్టు 15న మనం స్వాతంత్ర్యాన్ని సముపార్జించినప్పటికీ కూడా భారతదేశాన్ని సర్వసత్తాక, ప్రజాస్వామిక, గణతంత్ర రాజ్యాంగ ప్రపంచ దేశాల ముందు నిలబెట్టిన విధానం మాత్రం రాజ్యాంగాన్ని ఆమోదించిన దినంగా భావించాలన్నారు. 26 నవంబర్, 1949న పార్లమెంట్ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన దినంగా భావిస్తున్న సందర్భంలో భారత రాజ్యాంగ రచనకు అధ్యక్షత వహించిన మహనీయులు డా.బి.ఆర్. అంబేద్కర్ ను ఈ సందర్భంగా ఘనమైన స్మృత్యంజలి ఘటించాల్సిన అవసరముందని సూచించారు. డా.బి.ఆర్ అంబేద్కర్ చూపించిన మార్గంలో శ్రేయోరాజ్యం అనే మాటను గుర్తు చేసిన మంత్రి దుర్గేష్ మన పీఠికలో వెల్ఫేర్ స్టేట్ అనే మాటతో రాజ్యాంగాన్ని ప్రారంభించారని తెలిపారు. భారతదేశం శ్రేయస్సును కోరుకునే విధంగా కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం, అట్టడుగు వర్గాల వారిని సమున్నత స్థానంలో నిలబెట్టేందుకు వారికి రిజర్వేషన్ కల్పించడం, సమాన పనికి సమాన వేతనం, మహిళలకు ప్రత్యేక హక్కుల కల్పన వంటి అంశాలు చూస్తే ప్రపంచంలోనే అత్యద్భుత లిఖిత రాజ్యాంగంగా పేరు పొందిన భారత రాజ్యాంగం అనేక మందికి మార్గదర్శకంగా నిలబడిందని వివరించారు. రాజ్యాంగం ఎంత గొప్పగా రచించబడ్డప్పటికీ కూడా దానిని అమలు చేసే వ్యక్తి చెడ్డవాడైతే అది చెడ్డగా మారుతుందని తెలుపుతూ అమలు చేసే వారు మంచి వారైతే అది అద్భుతంగా ముందుకు వెళ్తుందని సమకాలిన మన ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను కూడా ఉటంకిస్తూ చెప్పవచ్చన్నారు. చెడ్డగా మారుతుందనడానికి గడిచిన 5 సంవత్సరాల కాలం ఉంటే..అది అమలు చేసే వ్యక్తి మంచివారైతే అది అద్భుతంగా ఉంటుందనేదానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారే నిలువెత్తు ఉదాహరణగా చెప్పవచ్చని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ఉదహరించారు. ప్రధానంగా భారత రాజ్యాంగ స్ఫూర్తిని మనందరం పొందాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజకీయాల్లో సరైన అవకాశాలు లభించక ఇబ్బందులు పడుతున్నారో, ఎవరైతే సమున్నత స్థానంలోకి రావాల్సిన వారున్నారో వారికి చేయూతనిచ్చి, బాసటగా నిలిచి వారిని ముందుకు తీసుకువస్తేనే రాజకీయాల్లో ఉన్నవారికి, రాజ్యాంగాన్ని నమ్మిన వారికి నిజమైన విధానంగా ఉంటుందని పేర్కొన్నారు. దానిని పరిపూర్ణంగా పోషిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మంత్రి అన్నారు. ఈ పరిణామ క్రమంలో, 75 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో భారత దేశ రాజ్యాంగం అనేక ఇబ్బందులకు లోనైందని, అనేక సార్లు సవరణలు చేశామని, అయినప్పటికీ సర్ బెనగల్ నరసింహారావు , బీఎన్ రావు చూపించిన మార్గదర్శకత్వం, మహనీయులు డా.బి.ఆర్. అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తికి భిన్నంగా ఆ మూలాలను దాటి ముందుకు వెళ్లలేదని చెబుతూ అది మన రాజ్యాంగం గొప్పతనం అని మంత్రి సభాముఖంగా తెలిపారు. 75 సంవత్సరాల రాజ్యాంగం ఆమోదం పొందిన రోజుకి పునరంకితులమవుదాం. శ్రేయోరాజ్యాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేద్దామని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.జారీ చేసిన వారు: పీఆర్వో, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖలి



## బషీర్ బాగ్ పారిశ్రామిక భవన్ లో ఆయిల్ కార్పొరేషన్ ఆఫీసులో భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా

**హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

హైదరాబాద్ లో బషీర్ బాగ్ పారిశ్రామిక భవన్ లో ఆయిల్ కార్పొరేషన్ ఆఫీసులో భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం మీడియాతో మాట్లాడడం జరిగింది...భారతదేశం ప్రతి ఏడాది నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం లేదా సంవిధాన్ దివస్‌గా జరుపుకుంటుంది.ఈ ప్రత్యేకమైన రోజు, భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న దత్తత పొందిన ఘట్టాన్ని గుర్తుచేసుకుంటుంది.ఆ రోజున రాజ్యాంగ అసెంబ్లీ రాజ్యాంగాన్ని ఆమోదించింది,అయితే అది 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది.దేశ ప్రజలు స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్ట్ 15), గణతంత్ర దినోత్సవం (జనవరి 26)ను పెద్ద ఎత్తున జరుపుకుంటారు.కానీ రాజ్యాంగ దినోత్సవం కొత్తదిగా ఉండటంతో అది పెద్దగా ప్రజాదరణ పొందలేదు.రాజ్యాంగ దినోత్సవం ప్రారంభం 2015 నవంబర్ 19న కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించింది.2015లో అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అతని ఆశయాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది.రాజ్యాంగ దినోత్సవ వేడుకలు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్కూళ్లు, కాలేజీలు,విశ్వవిద్యాలయాలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తాయి.విద్యార్థులకు రాజ్యాంగం ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగాలు,చర్చలు,మాక్ పార్లమెంట్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి.ఈ దినోత్సవం ప్రజాస్వామ్యం పట్ల అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. తన విద్యాభ్యాసం కోసం ఎన్నో ఆటంకాలను అధిగమించారు.విదేశాలకు వెళ్లి అగ్రశ్రేణి గ్రంథాలయాల్లో పుస్తకాలు చదివి గణనీయమైన జ్ఞానాన్ని పొందారు. అందుకే భారత రాజ్యాంగ రూపకర్తగా ఆయనను ప్రతిష్ఠించారు.భారత రాజ్యాంగ దినోత్సవం-గ్లోబల్ వేడుకలు భారత విదేశాంగ శాఖ సూచన మేరకు వివిధ దేశాల్లో భారత రాయబార కార్యాలయాలు కూడా రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుతున్నాయి.ఈ వేడుకలు భారతీయుల గర్వకారణంగా నిలుస్తున్నాయి...



## ప్రగతిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 26**

రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ రాజ్యాంగ నిర్మాత స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....రాజ్యాంగ దినోత్సవం అనేది భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజును గుర్తు చేసుకునే ప్రత్యేకమైన రోజని,1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించిందని,1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని,ఈ రోజు భారత రాజ్యాంగ నిర్మాతలు, ముఖ్యంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, అందించిన సేవలను స్మరించేందుకు, రాజ్యాంగంలోని మౌలిక హక్కులు, విధులను గుర్తుచేసుకునేందుకు పాటిస్తారని,భారతీయులుగా రాజ్యాంగ విలువలు మరియు నైతికతలను అనుసరించడంపై శ్రద్ధ పెంచడం లక్ష్యమని,ప్రజాస్వామ్య విధానాలు మరియు రాజ్యాంగ హక్కుల గురించి అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని,2015లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిందని,అప్పటి నుండి ఇది ప్రతిష్ఠాత్మకంగా జరుపుకుంటున్నారని అన్నారు




## జూనియర్ కళాశాలకు ఫర్నిచర్ అందజేత

**నవంబర్ 27 తెలుగు వెలుగు కూసుమంచి**

కూసుమంచి మండలానికి నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాలకు కంప్యూటర్లు, బీరువా, ఫర్నిచర్ కొంత లోటు ఉండగా కాలేజీ ప్రిన్సిపల్ వీరస్వామి గారు కుసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారికి తెలియపరచగా వారు స్థానిక శాసనసభ సభ్యులు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి తెలియపరచగా వారు వెంటనే స్పందించి జూనియర్ కళాశాలకు అవసరమైన ఫర్నిచర్ ను కంప్యూటర్లను ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి గారి చేతుల మీదగా ఈరోజు జూనియర్ కళాశాల సిబ్బందికి అందించడం జరిగింది.



## కరీంనగర్ కమీషనరేట్ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 26)**

కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలో మంగళవారంనాడు రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అడిషనల్ డీసీపీ ఏ ఆర్ అనోక్ జయకుమార్,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు సిబ్బంది అంతా రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ జానీమియా , శ్రీధర్ రెడ్డి ఇతర అధికారులు మినిస్టీరియల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## రాజ్యాంగ దినోత్సవ వేడుకలు..

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు కోణం విట్టల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. మంగళవారం పేట బిజెపి కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం స్వేచ్ఛ మానవత్వం అందిస్తూ రూపొందించబడ్డ మన భారత రాజ్యాంగానికి ఆమోదం తెలిపి నేటికీ 75 సంవత్సరాలు పూర్తయ్యాయని వివరించారు.. దేశవ్యాప్తంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నారన్నారు.. భారతదేశంలో రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి అన్నారు.. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ వాటి ఫలాలను ఆస్వాదిస్తూ బాధ్యతగల పౌరులుగా మెలగాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బండల శ్రావణ్ కుమార్.. నాయకులు బుగుడాల కృష్ణ.. శ్రీశైలం.. రాజు.. సురేష్.. రమేష్..శివ.. సాయిలు.. తదితరులు పాల్గొన్నారు...




## బొడ్రాయి పండుగకు స్వాగతం పలికిన గ్రామస్తులు

**తెలుగు వెలుగు కూసుమంచి నవంబర్ 26**

ముత్యాలమ్మ ,గంగమ్మ తల్లి,బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కందాళ కు ఆహ్వానం.. కూసుమంచి మండలం పెరికసింగారం గ్రామ నాయకులు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గారిని హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి డిసెంబర్ 13,14,న జరిగే గంగమ్మ తల్లి,ముత్యాలమ్మ తల్లి ,బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరవాలని కందాళను కోరారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సంద్ర బజారు, మహిళా అధ్యక్షురాలు అలివేలమ్మ, బొక్క వెంకట్ నరసింహారెడ్డి, బైరిశెట్టి శ్రీవాసరావు,తిక్కినేని ఉపేందర్, దొంగరి శ్రీనివారువు గ్రామ పెద్ద నాయకులు కలిసి మాజీ ఎమ్మెల్యే కందాళను ఆహ్వానించారు



## ప్రతి ఒక్క షాపులో తప్పనిసరిగా లైసెన్సులను డిస్ప్లే చేయాలి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఈరోజు కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతువేదిక నందు పురుగుమందుల ,ఎరువుల మరియు విత్తన వ్యాపారులకు కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సరిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డీలర్లు అందరూ విత్తన చట్టం పురుగు మందుల చట్టం మరియు ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ వంటి చట్టాలకు లోబడి వ్యాపారం చేయాలని సూచించారు. ప్రతి ఒక్క షాపులో తప్పనిసరిగా లైసెన్సులను డిస్ప్లే చేయాలని, స్టాకు బోర్డు మరియు ధరల పట్టికను ప్రదర్శించాలని, స్టాక్ రిజిస్టర్లను విధిగా రోజువారీగా అప్డేట్ చేయాలని, లైసెన్స్ నందు పిసిలు, ఓ ఫామ్ లు జతపరచుకోవాలని, పివో ఎస్ మెషిన్ లో ఉన్నటువంటి బ్యాలెన్స్ గ్రౌండ్ బ్యాలెన్స్ సరితూగాలని సూచించారు. ఎవరైనా ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మినట్లు సమాచారం వస్తే వారిపై సంబంధిత చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాలకు సంబంధించి %+ూ% రిపోర్ట్స్ మరియు విత్తన తయారీదారు యొక్క లైసెన్స్, సోర్స్ సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి , టెక్నికల్ ఏవో అరుణ మరియు మండలంలోని పురుగుమందుల, ఎరువుల మరియు విత్తన డీలర్లు పాల్గొన్నారు.



## బంగాళాఖాతంలో వాయుగుండం...

# ఏపీలో రేపటి నుంచే వర్షాలు

**అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారిన వైనం**

**ఏపీలో దక్షిణ కోస్తా, రాయలసీమకు వర్ష సూచన**


**ఈ నెల 29 వరకు వర్షాలు**

**దక్షిణ కోస్తాలో ఈదురుగాలులు**

**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం...**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

వాయుగుండంగా మారింది. ప్రస్తుతం తూర్పు హిందూ మహాసముద్రాన్ని ఆనుకుని దక్షిణ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా కేంద్రీకృతమై ఉంది. ఇది రాగల 24 గంటల్లో వాయవ్య దిశగా పయనించి తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడించింది. ఆ తర్వాత 48 గంటల్లో ఇది తమిళనాడు, శ్రీలంక తీరాల వైపు పయనించే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమలో ఈ నెల 29 వరకు కొన్ని చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. దక్షిణ కోస్తాలో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తీరానికి చేరుకోవాలని సూచించింది. దక్షిణ కోస్తా తీరం వెంబడి రేపు, ఎల్లుండి 50 నుంచి 75 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ఏపీఎస్డీఎంఏ వివరించింది. ఇక, రేపు, ఎల్లుండి (ఈ నెల 26, 27 తేదీల్లో) నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, వైఎస్సార్, శ్రీ సత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు



కురుస్తాయని తెలిపింది. ఈ నెల 28న దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఏపీఎస్డీఎంఏ తన బులెటిన్ లో పేర్కొంది. నవంబరు 29న గుంటూరు, ప్రకాశం, బాపట్ల, నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు... విశాఖ, అనకాపల్లి, కాకినాడ, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి, కోనసీమ, ఉభయ గోదావరి, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

## 75 వ రాజ్యాంగ దినోత్సవం పునస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు.

**కొడిమ్యాల:నవంబర్ 26(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండల కేంద్రంలోని 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న అందరికీ స్వేచ్ఛ స్వాతంత్రం సమానత్వం అన్ని వర్గాల వారికి హక్కులు అనేక చట్టాలు న్యాయాలు ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని 1949లో నవంబర్ 26న భారత ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన రోజు రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ గా బి.ఆర్ అంబేద్కర్ తో పాటు మొత్తం కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు భారతీయులందరూ రాజ్యాంగాన్ని గౌరవించి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇట్టి కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మేనినేని రాజనర్సింగరావు, ఏఎంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ ప్రసాద్, చిలువేరి నారాయణ గౌడ్,పులి వెంకటేష్ గౌడ్,గుడి మల్లికార్జున్ రెడ్డి,సురుగు శ్రీనివాస్,కోలాపురం రమేష్, గడ్డం చంద్రమోహన్ రెడ్డి, నేరెళ్ల మహేష్,నాయకులు పాల్గొన్నారు.



## హుజురాబాద్:పాటీమీద ఆంజనేయస్వామి దేవాలయం వద్ద నూతన షెడ్డు ప్రారంభం.

**హుజురాబాద్ బల్దియా చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్...**

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 26 )**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ కేంద్రంలో గల రంగనాయకుల గుట్ట సమీపంలో పాటీమీద ఆంజనేయస్వామి సరస్వతి మాత సహిత ఆలయంలో భక్తుల సౌకర్యార్థం సరస్వతి మాత ఆలయం ముందు నూతనంగా రేకుల షెడ్డు ఎస్ పి ఆర్ పాఠశాల అధినేత జగన్ వేయించగా మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. జగన్ తో కలిసి ఆ షెడ్డును మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, కౌన్సిలర్ అపరాజ ముత్యంరాజు ప్రారంభించగా కార్యక్రమంలో ఆలయ పూజారులు, తిరుమలయ్య, ప్రదీప్, భూమ్,రామకృష్ణ, రాంబాబు, వాసు, దోమకుంట్ల రాజు,భక్తులు పాల్గొన్నారు.....ఈ సందర్భంగా ఎస్ పి ఆర్ పాఠశాల అధినేత జగన్ ను ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు.



## గుండ్లపల్లిలో పంచాయతీ భవనానికి భూమిపూజ

**ఎమ్మెల్యే కోరిక మేరకు 2 గుంటలు భూదానం ఉదారతను చాటుకున్న వంగల నర్సింహారెడ్డి**

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 26)**

గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన వంగల నర్సింహారెడ్డి అనే రైతు గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలు విలువ చేసే రెండు గుంటల స్థలాన్ని దానం చేసి ఉదారతను చాటుకున్నాయి. ఆ స్థలంలో రూ.20 లక్షల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిదులతో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం పనులకు మంగళవారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అవసరమైన స్థలం కోసం అన్వేషించినప్పుడు వంగల నర్సింహారెడ్డి కుటుంబానికి చెందిన స్థలం అనువుగా అనిపించిందన్నారు. అందుకే పంచాయతీ కోసం స్థలం కావాలని కోరినప్పుడు ఏమాత్రం ఆలోచించకుండా వంగల నర్సింహారెడ్డి 30 లక్షల రూపాయలు విలువ చేసే రెండు గుంటల భూమిని విరాళంగా ఉచ్చి ఉదారతను చాటుకున్నారని ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆయనను అభినందించారు. గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములైనప్పుడే ప్రగతి పరుగులు పెడుతుందన్నారు.

**చొక్కారావుపల్లె లో...**

చొక్కారావుపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 13 లక్షల రూపాయల నిధులతో టాయిలెట్లు, మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులకు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా నియోజవర్గంలోని అన్ని మండలాలలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమాల్లో మండల తహసీల్దార్ నరేందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, గన్నేరువరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి, అనిల్, శ్రీధర్ రెడ్డి, కాల్వ కొమురయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం.

**కొడిమ్యాల:నవంబర్26(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి అంబేద్కర్ రాజ్యాంగ రచన కు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు చిత్రలేఖన,వక్తృత్వ, రాజ్యాంగం గొప్పదనం గూర్చి మాట్లాడటం వంటి పోటీల కార్యక్రమాలు నిర్వహించి ప్రిన్సిపల్ లావణ్య చేతులమీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లావణ్య ఉపాధ్యాయులు శిరీష,రోహిణి విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన బీటీ రోడ్డు మరియు సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న

**నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**తెలుగు వెలుగు ప్రతినిధి రెడ్డి నారాయణఖేడ్ డివిజన్**

నిజాంపేట్ మండల పరిధిలోని పొడ్చట్ పల్లి గ్రామంలో ఈరోజు నూతన బీటీ రోడ్డు ను %బాౌణ% రోడ్డు నుండి పూడ్చట్ పల్లి గ్రామం వరకు మొత్తం 1కోట్ల 70లక్షల రూపాయల నిధులతో తో బీటీ రోడ్డు మరియు నిజాంపేట్ మండల %డ% కేంద్రంలో సీసీ రోడ్డు మంజూరు చేయించిన సందర్భంగా ఈరోజు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కూడా రైతులకు ఇబ్బందులు లేకుండా మా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క పథకాన్ని ప్రతి ఒక్క పేదవాడికి అందే విధంగా చూస్తామని అలాగే గ్రామాలలో రోడ్డు సౌకర్యం ప్రతి గ్రామానికి కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు అలాగే గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురండి సమస్యలను పరిష్కారం చేయడానికి తప్పకుండా కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పట్లోళ్ల చంద్ర శేకర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మరియు రాకేష్ కుమార్ షేట్కర్ రాష్ట యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గారులి తహెర్ మండల అధ్యక్షులు,వినోద్ పాటిల్ జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఉపద్యక్షులు,రమేష్ చౌహాన్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,కిషన్ నాయక్, శంకర్ గౌడ్ మండల అధ్యక్షులు,లింగా రెడ్డి మాజీ ఎంపీటీసీ, రాధాకిషన్ సెట్, గోలి రాములు సెట్,దాస్తయ్య,మరియు ప్రభుత్వ అధికారులు, పోడ్చాట్ పల్లి గ్రామ మరియు నిజాంపేట్ గ్రామాలకు చెందిన ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## దళారుల బారి నుండి పత్తి రైతులను ఆదుకోవాలి

**బ్లాక్ లో పత్తి కొంటున్న దళారులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి**

**పత్తి కింటాల్ కు మద్దతు ధర పదివేల రూపాయలు ఇవ్వాలి.**

**( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)**

సదాశివపేట మండలంలో పత్తి రైతులకుమోసం చేస్తు బ్లాక్ లో దర్జాగా పత్తిని కొనుగోలు చేస్తున్న దళారుల పైన ప్రభుత్వ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని. పత్తి క్వింటాల్కు పదివేల రూపాయలు మద్దతు ధర ప్రకటించాలని సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి జయరాజ్ సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సదాశివపేట మండలంలో బ్లాక్ లో పత్తి కొనుగోలు చేస్తున్న ప్రాంతాన్ని సిపిఎం నాయకత్వం పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి %+%, జయరాజ్ %జూవీ% సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలోని పత్తి ఎక్కువ పంట ఉన్న ప్రాంతం సదాశివపేట అని అన్నారు. పత్తి రైతులు ఈ ప్రాంతంలో ఎక్కువ సమస్యలతో బాధపడుతున్నారు. ఆరుకాలం కష్టపడి పండించిన పత్తికి సరియైన మద్దతు ధర లేకపోవడం దుర్మార్గమన్నారు. ఈ మండలంలో పత్తి రైతులను మోసం చేసే దళారుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతుంది అన్నారు. దళారులు బ్లాక్ లో పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు రైతులను మోసం చేస్తూ బహిరంగ మార్కెట్లలో తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేసే దళారుల పైన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. అనేక మంది రైతులు మోస పోతున్న పరిస్థితి ఈ ప్రాంతంలో ఉందన్నారు. పత్తి రైతుల పైన దళారుల యొక్క ఆధిపత్యం విపరీతంగా పెరుగుతుంది డబ్బులు కూడా సకాలంలో ఇవ్వక అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్న పరిస్థితి ఉంది అన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రంలోని రైతుల దగ్గర నుంచి దళారులు పత్తి తక్కువ ధరకు కొంటున్న పరిస్థితి ఉంది అన్నారు. సీసీఐ అధికారుల యొక్క నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు.. పత్తి రైతులకు ఆదుకోవడానికి ప్రభుత్వం క్వింటాలుకు పదివేల రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు తక్షణమే పత్తి రైతులను మోసం చేస్తున్న దళారుల పైన అధికారులు కఠిన చర్యలు తీసుకొని పత్తి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భూషణం అనిల్ శ్రీనివాస్ మల్లేష్ రమేష్ గౌడ్ అశోక్ ఎండి ఖయ్యూం ఏ సబ్ తదితరులు పాల్గొన్నారు





## మాదిగల ఐక్యవేదిక ఆత్మీయ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరించిన

**కొమ్ము ప్రసాద్ మాదిగ.**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

డిసెంబర్ 8వ తేదీ ఆదివారం జరిగే పాలేరు నియోజకవర్గ స్థాయి మాదిగల ఐక్యవేదిక ఆత్మీయ సమ్మేళన కరపత్రాన్ని కొమ్ము ప్రసాద్ ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ దేశంలో దాదాపుగా 25 శాతం కలిగి ఉన్న నేటి వరకు కూడా మాదిగ జాతి మనుగడ సాధించలేకపోతున్నామని ముఖ్యంగా ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో పురోగతి సాధించలేకపోయాం. దీనికి కారణం మనలో అనైక్యత మరియు నాణ్యత గల విద్యను పొందలేకపోవడం ముఖ్యంగా రాజకీయంగా ఒకటిగా లేము మనకు ఒక ఉమ్మడి లక్ష్యం లేదు మన హక్కుల కొరకు పోరాడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు తన కుటుంబాన్ని భవిష్యత్తును జీవితాన్ని త్యాగం చేసి దళిత జాతి ప్రజలకు రాజకీయ హక్కులను సాధించి పెట్టారు రిజర్వేషన్ ద్వారా వచ్చిన ఉన్నత ఉద్యోగులు ప్రజాప్రతినిధులు సమాజంలో సౌకర్యాలను పొందే సుఖమైన జీవితాన్ని అనుభవిస్తున్నారే గాని జాతి ఆశించిన ఆత్మ గౌరవాన్ని సమానత్వాన్ని పొందడం లేదు ఎందుకంటే ఇంకా వెనకబడుతనాన్ని అనుభవిస్తున్నాము తరతరములుగా వస్తున్న వెనక బాటుతనాన్ని పోగొట్టుకొని ఆత్మగౌరవంతో తలెత్తుకొని బ్రతికే అవకాశాన్ని అందిపుచ్చుకునే ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాట్లాడటం



## మాలల హక్కుల కోసం ఉద్యమించాలి.

తెలుగు వెలుగు ప్రతినిధి

జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్. కొడిమ్యాల:నవంబర్26(తెలుగు వెలుగు).మాలలు హక్కులు, ఆత్మగౌరవం కోసం అందరు కలిసి కట్టుగా ఉద్యమం చేయాలని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ పిలుపునిచ్చారు.మంగళవారం కొడిమ్యాల మండలం రాంసాగర్ మండలంలోని మాల సంఘం భవనంలో మాలల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాయితి శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా ఇంకా రాజ్యాంగ ఫలాలు అందక వెనుకబడి పోయారు.సమాజంలో నేటికీ మాలలు వివక్షకు గురవుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు.ఆత్మగౌరవం జనాభా లో వాటా కోసం రాజ్యాంగ రక్షణ కోసం వచ్చే నెల 1వ తేదీన హైదరాబాద్ లో జరిగే మాలల సింహ గర్జన సభలో లక్షలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .అనంతరం హాలో మాల చలో హైదరాబాద్ కరపత్రాన్ని సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సీ వేల్ఫేర్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మెట్టు దాస్,మాల మహానాడు మండల అధ్యక్షుడు కాయితి రాజు,బొలుమల్ల శ్రీనివాస్, గోల్కొండ నాంపల్లి,గంగరాజం,గంగసాగర్,సత్తయ్య, భాస్కర్ ,కరునాకర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు



## ఎన్ హెచ్ ఆర్ సి ములుగు మండల అధ్యక్షులుగా వీరమల్ల రామస్వామి

( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 26 )

ములుగు పట్టణ అధ్యక్షురాలుగా ఉప్పుల కోమల నియామకం నియామకాలు అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య,ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు మండల అధ్యక్షులుగా ఇంచర్ల గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు వీరమల్ల రామస్వామి, ములుగు పట్టణ అధ్యక్షులుగా ఉప్పుల కోమలను నియమించినట్లు జిల్లా ఎన్నికల ఇన్చార్జి కోడిపాక రవి తెలిపారు. ఈ మేరకు ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్, ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం కృషి చేయాలని వారికి సూచించారు. రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రామస్వామి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ పదవిని నీతి, నిజాయితీతో నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. బలమైన లీగల్ ప్రొసీజర్ తో, ప్రోటోకాల్ సిస్టంతో ఏర్పాటైన ఎన్ హెచ్ ఆర్ సి సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. తమకు ఈ పదవులు అందించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బలుగూరి సంజీవయ్య, కూరాకుల బాలకృష్ణ, ఓంకారం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 29న ఏర్పాటు చేసే దీక్షా దివస్‌కు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలి....

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

దీక్ష దివస్ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన, దీక్ష దీవస్ జిల్లా ఇంఛార్జి దేవి ప్రసాద్ నేతృత్వంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం... దీక్ష దివాస్ కార్యక్రమ నిర్వహణ కొరకు పలు సూచనలు సలహాలు చేసి దిశానిర్దేశం ..ఆనాటి ఉద్యమ చిత్రాలను ఎగ్జిబిషన్ గా దీక్ష దివస్ లో ఏర్పాటు ...భవిష్యత్తు ఉద్యమాలపై ఈ దీక్ష దివస్ ద్వారా దిశా నిర్దేశం ... దీక్ష దివస్ పార్టీ శ్రేణుల్లో నూతనఉత్తేజంకలిగించాలి ...రాష్ట్రంలోనే సంగారెడ్డి జిల్లా దీక్షా దివాస్ వేడుకలు ఆదర్శంగా నిలవాలి....సన్నాహక సమావేశం లో పాల్గొన్న జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే లు చంటి క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, నాయకులు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి... తదనంతరం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ దేవీ ప్రసాద్ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కె దక్కుతుందని సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు.ఈ నెల 29న ఏర్పాటు చేసే దీక్షా దివస్‌కు విజయవంతం చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఇంచార్జి దేవీ ప్రసాద్ లు మాట్లాడారు... కేసీఆర్ పాలనలో తెలంగాణ ఖ్యాతిని దేశానికి చాటి చెప్పిన ఘనత కెసిఆర్ ది అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు అన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయ్యే ప్రమాదంలో ఉందని అన్నారు. రాష్ట్రానికి ఆదర్శంగా దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ చేపట్టిన దీక్ష తెలంగాణ ఉద్యమానికి చారిత్రక మలుపు తెచ్చిందని దీక్ష దివాస్ ఇంచార్జ్ దేవి ప్రసాద్ అన్నారు. దీక్ష దివాస్ ని స్ఫూర్తి దినంగా జరుపుకుంటున్నామని అయన స్పష్టం చేశారు. కెసిఆర్ ఉద్యమ చరిత్ర భావితరాలకు తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. పదేళ్లుగా జరిగిన తెలంగాణ వికాసాన్ని 11 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసం చేసే కుట్రలు చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ నెల 29న సంగారెడ్డిలో దీక్షా దివస్‌కు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇట్టి కార్యక్రమం జిల్లా పార్టీ కార్యాలయం కంది లో ఏర్పాటు చేశామని ప్రజా ప్రతినిధులు , మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు తప్పకుండా హాజరుకావాలని తెలిపారు.



# అస్వస్థతకు గురై విద్యార్థిని మృతి

-పెద్ద మనుషుల రంగ ప్రవేశంతో పోలీస్ కేసులు కాకుండా..విద్యార్థి ప్రాణానికి లక్ష రూపాయల ఖరీదు

-కస్తూర్బా స్కూల్ సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని తల్లిదండ్రుల ఆరోపణ

-విద్యార్థినీ మృతికి కాలకులపై చర్యలకు విద్యార్థి సంఘాల డిమాండ్

-నిత్యశ్రీ కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్గేషియా ప్రకటించాలని డిమాండ్.

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 26)

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట కస్తూరిబా పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న నిత్యశ్రీ 16 అనే విద్యార్థిని మృతి చెందింది. పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే తమ కూతురు మృతి చెందిందని విద్యార్థిని తల్లిదండ్రులు ఇందిర-రవిలు ఆరోపిస్తున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ముల్కలపల్లి గ్రామానికి చెందిన ఇందిర-రవి దంపతులకు ఇద్దరు పిల్లలున్నారు. వారిలో కూతురు నిత్యశ్రీ జమ్మికుంట పట్టణంలోని కస్తూరిబా పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది. ఈ నెల 17న నిత్యశ్రీ పాఠశాలలో అస్వస్థతకు గురైంది. కాగా సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు నిత్యశ్రీని ఆసుపత్రికి తీసుకెళ్లి డాక్టర్ కు చూపించి తిరిగి హాస్టల్లో చేర్పించారు. తదుపరి విద్యార్థినీ పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ, పాఠశాల ఉపాధ్యాయురాలు అనూష, ఏఎన్ఎం ప్రభావతిలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి తన కూతురి ప్రాణాలను బలి తీసుకున్నారని తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారు. తన కూతురు నిత్యశ్రీ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో వారికి సరైన సమయంలో సమాచారం అందించలేదని తల్లిదండ్రులు వాపోయారు. తన కూతురు ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాలాడుతున్న సమయంలో తమకు సమాచారం అందించారని, వెంటనే చికిత్స నిమిత్తం హన్మకొండలోని ఒక ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిందని తల్లిదండ్రులు తెలిపారు. తన కూతురు మృతి చెందడానికి పాఠశాల సిబ్బందే



కారణమని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విద్యార్థిని మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు పాఠశాలకు వచ్చి వివరాలను సేకరించి జిల్లా కలెక్టర్ కు నివేదికను అందజేయనున్నట్లు తెలిపారన్నారు. ఈ మేరకు పాఠశాల సిబ్బందిపై ఎలాంటి కేసులు నమోదు కాకుండా ఉండేందుకు పెద్దమనుషుల రూపంలో కొంతమంది మధ్యవర్తులు రంగ ప్రవేశం చేసి మృతి చెందిన విద్యార్థిని ప్రాణం ఖరీదు లక్ష రూపాయలకు వెలకట్టినట్లు సమాచారం. అలాగే పాఠశాల యజమాన్యంపై ఎలాంటి కేసులు పెట్టకుండా తల్లిదండ్రులతో బేరసారాలు చేయడంతో దిక్కు తోచలేని స్థితిలో ఉన్న ఆ విద్యార్థిని తల్లిదండ్రులు పెద్దమనుషుల ఒప్పందానికి తలోగ్గినట్లు మొగుళ్ళపల్లి మండలంలో జోరుగా చర్చ కొనసాగుతుంది. ఈ సందర్భంగా విద్యార్థిని మృతికి కారణమైన పాఠశాల యజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, నిత్యశ్రీ కుటుంబానికి ప్రభుత్వం 5 లక్షల ఎక్స్గేషియా ప్రకటించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## రూ.20 లక్షలతో రాఘవపూర్ పంచాయతీ భవనం భూమిపూజ.

ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి..

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 26 )

కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం రాఘవపూర్ గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద 20 లక్షల నిధులతో గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తవుతున్న తరుణంలో ప్రభుత్వం చేసిన కార్యక్రమాల గురించి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓదెలు యాదవ్,వైస్ చైర్మన్ రామిడి తిరుమల్, మాజీ ఎంపీపీ ముద్దసాని సులోచన-శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, గసికంటి సంపత్, మీస సత్యనారాయణ, కోంద్ర సురేష్, కనుకం అశోక్, కొత్తకొండ శంకర్, ఇర్ఫాన్, రామిడి తిరుపతి, బందెల మహేందర్,చలిగంటి సంపత్, కనుకం కుమార్, రామగిరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంట్లో సిలిండర్ పేలి అగ్ని ప్రమాదానికి గురైన ఏఎస్సై చికిత్స పొందుతూ మృతి.

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 26)



కరీంనగర్ లోని సీసీఆర్బి విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై టి. రామస్వామి ఈ నెల 17వ తేదీ ప్రమాదవశాత్తు ఇంట్లో సిలిండర్ పేలి అగ్ని ప్రమాదానికి గురయ్యాడు. చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. దురదృష్ఠవశాత్తు తొమ్మిది రోజుల అనంతరం చికిత్స పొందుతూ మంగళవారంనాడు ఉదయం ఆయన మృతి చెందారు.

## ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు.

కొడిమ్యాల:నవంబర్26(తెలుగు వెలుగు).

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి ఇంచార్జి ప్రిన్సిపాల్ కె.వేణు అధ్యాపకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.విద్యార్థుల చేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగ చారిత్రక నేపథ్యాన్ని వివరిస్తూ, రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యొక్క కృషిని కొనియాడారు.ప్రతి విద్యార్థి రాజ్యాంగంలోని విషయాలను తెలుసుకొని ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో,రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించడంలో ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి. తిరుపతి,అధ్యాపకులు జైపాల్ రెడ్డి, ప్రమోద్ కుమార్, బాలకృష్ణరెడ్డి,జయ శీల,అనిల్ కుమార్,సుమన్,భాస్కర్,ప్రవీణ్ కుమార్,దీక్షిత,ఆఫీస్ సిబ్బంది బాబూమియా,విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




## సంగారెడ్డి పట్టణం నందు గల తెలంగాణ గిరిజన న్యాయ కళాశాల నందు న్యాయ అవగాహన సదస్సు

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల ప్రకారం , రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను గుణంగా , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి .జి.భవానీ చంద్ర సూచనలతో ఈరోజు భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్య దర్శి బి.రమేష్ సంగారెడ్డి పట్టణం నందు గల తెలంగాణ గిరిజన న్యాయ కళాశాల నందు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ దినొస్తవం సందర్భంగా జడ్జి మాట్లాడుతు ప్రతి సంవత్సరం, 26 నవంబర్ భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటారు, దీనిని జాతీయ న్యాయ దినోత్సవం అని కూడా పిలుస్తారు. ఈ ప్రత్యేక రోజు 1949లో భారత రాజ్యాంగాన్ని ఆమోదించడాన్ని సూచిస్తుంది, ఇది భారతదేశ ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. 1949లో రాజ్యాంగాన్ని ఆమోదించిన విషయాన్ని గుర్తుచేసుకోవడానికి నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటారు. ఇది దేశానికి మార్గదర్శక సూత్రాలను రూపొందించిన నాయకుల కృషి మరియు దార్శనికతను గౌరవిస్తుంది.భారత రాజ్యాంగ దినోత్సవం ,మన దేశానికి మార్గనిర్దేశం చేసే ప్రాథమిక సూత్రాలను గౌరవిస్తుంది. పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ మరియు సమానత్వాన్ని నిర్ధారించడంలో రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను ఇది మనకు గుర్తు చేస్తుంది. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా, దేశవ్యాప్తంగా ప్రజలు రాజ్యాంగ ప్రవేశికను చదవడం ద్వారా మరియు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా జరుపుకుంటారు. పాఠశాలలు, కళాశాలలు మరియు ప్రభుత్వ సంస్థలు రాజ్యాంగం మరియు దాని ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తాయి.భారతదేశంలో రాజ్యాంగం అత్యున్నతమైన చట్టం. అన్ని ఇతర చట్టాలు దాని సూత్రాలను అనుసరించాలి.ఇది ఏర్పాటు చేయబడిన నియమాలు మరియు మార్గదర్శకాల సమితి ప్రకారం ప్రభుత్వం నడుస్తుందని నిర్ధారిస్తుంది.ప్రాథమిక హక్కులను రక్షిస్తుంది.రాజ్యాంగం పౌరులందరికీ సమానత్వం మరియు జీవించే హక్కు వంటి ప్రాథమిక హక్కులను హామీ ఇస్తుంది.ఈ దినోత్సవం లో జడ్జి బి.రమేష్ ,కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ.నిరీక్షణ రావు లెక్చరర్లు మరియు విద్యార్థులు, చీఫ్ డిఫెన్స్ లీగల్ కౌన్సెల్ శ్రీ.దేవదాస్ పాల్గొన్నారు




## అంగరంగ వైభవంగా 52వ పుణ్య స్మరణోత్సం

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

నిరంజన ప్రణవ స్వరూపులు జగద్గురువులు శ్రీ విరూపాక్షానంద మహాస్వామి వారి 52 వ పుణ్య స్మరణ ఉత్సవము స్థానిక పెద్దమటములో అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు నిర్వాహకులు లింగం స్వామి అన్నారు.ప్రాతః కాలము సుప్రభాత సేవ మరియు గణపతి గౌరీ ఆవాహిత మండపారాధన, అప్పగారి గదిగేకీ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం వీరశైవ వటువులకు అయ్యాచార దీక్ష సంస్కరణ నిర్వహణ ఈ కార్యక్రమంలో మ.ని.ప్ర. శాంత లింగ మహస్వామి, సటస్థల బ్రహ్మ శివయోగి శివ చార్య మహా స్వామి, దత్తగిరి మహారాజ్, జంగమ అర్చక పురోహితులు, సదాశివపేట వీరశైవ సమాజం గౌరవ సభ్యులు భక్తులు పాల్గొని జగద్గురులు విరూపాక్షనందా మహ స్వామి వారి మంగళ ఆశీస్సులు పొంద మహా ప్రసాదం స్వీకరించినట్లు నిర్వాహకులు తెలియజేశారు.



# కేంద్ర బిజేపి ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను

# వ్యతిరేకిస్తూ నిరసించిన కార్యక్రమం

## వ్యవసాయ, రైతు, కార్మిక సంఘాలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 26 తెలుగు వెలుగు :**




రైతు వ్యతిరేక మూడునల్ల చట్టాలు, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఎన్టీఆర్ చౌరస్తాలో ఆందోలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు భూమోల్ల కృష్ణయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి వై గీత, ఏ ఐ కె ఎస్ జిల్లా కార్యదర్శి గోపాల్ రెడ్డి, ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా అధ్యక్షులు వై మహేందర్,సిఐటియు జిల్లా కార్యదర్శి రామకృష్ణ, ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి పీర్ మహమ్మద్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు మంగమ్మ లు మాట్లాడుతూ సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్ కె ఎం), కార్మిక సంఘాల దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు వ్యవసాయ, రైతు, కార్మిక సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం దేశంలోని వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను ఆధాని, అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టుటకై రైతు వ్యతిరేక నల్ల చట్టాలను, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను తీసుకువచ్చాడని, ఈ చట్టాలను రద్దు చేసేవరకు దశల వారి పోరాటాలకు సిద్ధం కావాలని రైతులకు, కార్మికులకు పిలుపునిచ్చారు. కొంతమంది పెట్టుబడిదారుల కోసం యావద్దేశ సంపదనంతా దార దత్తం చేస్తూ పేదల యొక్క జీవన ప్రమాణాలను దెబ్బతీస్తూ హక్కుల పైన ఆంక్షలు విధిస్తూ కార్మిక వర్గాన్ని రైతాంగాన్ని కుదేలు చేసేటటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల పక్షాన రైతుల పక్షాన పోరాటాలు చేస్తూనే ఉంటామని రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమంలో వ్యవసాయ రైతు కార్మిక సంఘాల నాయకులు వెంకటయ్య, మల్లేష్, శ్రీకాంత్, రాములు, సుదర్శన్, సురేష్, అనంతయ్య, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ప్రైవేట్ హాస్పటల్ ఫీజుల దోపిడీని అరికట్టాలి

## ఖమ్మం జిల్లా కేంద్రంలో పలు ప్రైవేట్ హాస్పటల్లో

## పి వై ఎల్-పి ఓ డబ్ల్యు బృందం సర్వే

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో ఆపరేషన్ల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలానే ప్రైవేట్ దయాగ్నొస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియా పై ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ పై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తలపెట్టింది అందులో భాగంగా మంగళవారం పి ఓ డబ్ల్యు-పి వై ఎల్ బృందం ఖమ్మం పలు ప్రైవేట్ హాస్పటల్లో సర్వే చేసి రోగులతో మాట్లాడారు ఈ సర్వేలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్ పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోకినపల్లి లలిత ఆవుల మంగతాయి జిల్లా సహాయ కార్యదర్శి శోభ పి వై ఎల్ నాయకులు గొడ్డేటి అశోక్ రమేష్ పాల్గొన్నారు.



# కరీంనగర్ భగత్ నగర్ నివాసి వీరగోని లక్ష్మి పార్థీవ దేహం చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీకి దానం.

## భర్త పెంటయ్య కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపిన

## పలువురు ఉపాధ్యాయ సంఘాల,రాజకీయనాయకులు,..

**( తెలుగు వెలుగు ప్రతి నిధి కరీంనగర్ నవంబర్ 26 )**

కరీంనగర్, భగత్ నగర్ నివాసి వీరగోని పెంటయ్య (రిటైర్డ్ ఎంఈఓ, ఉపాధ్యాయ సంఘ నాయకులు)సతీమణి లక్ష్మి అనారోగ్యంతో మరణించగా,వారి పార్థీవ దేహాన్ని చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీకి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో దానం చేయడం జరిగింది.గతంలో పెంటయ్య -లక్ష్మి దంపతులు సదాశయ ఫౌండేషన్ వారికి శరీర దానం చేస్తామని అంగీకార పత్రాలపై సంతకాలు చేసి ఇవ్వడం జరిగింది.వారి ఆశయం మేరకు కుటుంబ సభ్యులు గౌరవించి లక్ష్మి దేహం దానం చేశారు.సమాజహితం కోరి భావి డాక్టర్ల వైద్య పరిశోధనకు శరీరదానం చేసిన భర్త పెంటయ్య, కుమారులు ,కోడండ్లు సురేష్ -మానస, నరేష్ -కృష్ణవేణి, కూతుర్లు, అల్లుండ్లు సమత-తిరుపతి,సౌజన్య-శ్రీనివాస్ మనుమలు మనుమరాండ్లకు పాల్గొన్న ముఖ్యులు అన్నవరం దేవేందర్,యం.రఘుశంకర్ రెడ్డి,రాజేందర్,కోల రాజమల్లు, సారయ్య గౌడ్ (మాజీ జడ్పీటీసీ ),నారాయణ రెడ్డి,రవీందర్ రావు, జూకంటి జగన్నాథం,లచ్చయ్య సోమయ్య,శ్రీధర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు, తెలంగాణ రచయితల వేదిక నాయకులు, సింగరేణి నాయకులు పి.చంద్ ,రాజయ్య,ఇంజనీర్ కోల అన్నారెడ్డి మరియు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు కనకయ్య, రాంరెడ్డి, శంకర్రావు,వాసు అభినందనలు తెలిపి ,శరీర దాత లక్ష్మి కి నివాళులు అర్పించారు.ఈసంధర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ యాసిన్,ఎనాటమీ హెడ్ డాక్టర్ అనిత శరీర దాత కుటుంబానికి,సదాశయ ఫౌండేషన్ వారికి అభినందనపత్రం అందజేసి ధన్యవాదాలు తెలియజేశారు..



# భారత రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా

**తెలుగు వెలుగు ప్రతినిధి**

మంగళవారం నాడు మారేపల్లి సాయికుమార్ కోలుకుందే మోహన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక బస్టాండు ఎదురుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చుక్కల నాగరాజు, కిష్టాపురం రాజు, మారేపల్లి రమేష్, నిజాంపురం మాణిక్ రావు, చందాపూర్ రాజు, పూల హాజీ, విట్టల్ రెడ్డి పాల్గొన్నారు.




# పౌరులందరికీ జాతీయ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు

## జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 26 తెలుగు వెలుగు :**

వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. పోలీస్, డీపీవో సిబ్బంది తో బాధ్యతగల భారత పౌరులుగా చట్టాన్ని గౌరవిద్దాం.ప్రాథమిక హక్కుల్ని పొందుదాం ప్రాథమిక బాధ్యతల్ని నిర్వర్తిద్దాం బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుతూ బాధ్యతగా నడుచుకుందాం అని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని,రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తూ దేశాభివృద్ధిలో బాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్థంభంగా నిలవడమే కాక ప్రపంచ దేశాలకు మన దేశం ఆదర్శంగా నిలవడంలో భారత రాజ్యాంగం ప్రధాన భూమిక పోషిస్తుందని ఆయన చెప్పారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ యూ. రవీందర్ రెడ్డి, ఏవో జోతిర్మనీ, ఏ ఆర్ డీస్పీ వీరేష్, ఎస్ బి ఇన్స్పెక్టర్ డీవీపీ రాజు, ఆర్ ఐ లు అంజాత్ పాషా, దేవిడ్, ఎస్సై లు, ఆర్ ఎస్ ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.





# భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**రాయికల్ .తెలుగు వెలుగు ప్రతినిధి .నవంబర్ 26.**

రాయికల్ పట్టణంలో పలువురు యువకులు రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ రాజ్యాంగ ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తూ 1949సం నవంబరు 26వ తేదిన భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ప్రవేశ పెట్టి దాదాపు 75 సంవత్సరాలు అయితే భారత రాజ్యాంగం మాత్రం 1950 జనవరి 26 అమలు అయింది అయితే నవంబరు 26ను భారత రాజ్యాంగ దినోత్సవంగాను జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగాను మనం జరుపుకుంటున్నాము డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యేక్క ఆశయాలను సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం లౌకిక రాజ్యం రాజ్యానికి మతం కులం జాతి లేదు అందుకే భారత దేశపౌరులమైన మనం, మన పాలకులు రాజ్యాంగం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి రాజ్యాంగ విలువులను ప్రచారం చేసినపుడే సమాజంలో హింసాత్మాక దాడులు, మత విద్వేషాలు తొలగిపోవాలని మన పిల్లలు విజ్ఞానవంతులుగా ప్రతి రంగంలోనూ పోటి పడి మరి మన హక్కులను సొంతం చేసుకున్నప్పుడే నిజమైన రాజ్యాంగం అమలులోకి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కుంబోజి రవి, చెలిమెల మల్లేష్, ఎల్లే రాజేష్, కండ్లపల్లి సాయికుమార్ బొమ్మ కంటి అనిల్ కుమార్, మామిడాల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు



# పెట్రోలింగ్ చేస్తుండగా పోలీసుల కంటపడ్డ విద్యార్థులు

## -పాఠశాల యజమాన్యానికి, తల్లిదండ్రులకు సమాచారం..

## అందించి విద్యార్థులను అప్పగించిన పోలీసులు

**(తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 26)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో మొగుళ్ళపల్లి పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో హన్మకొండ జిల్లా పరకాలలో విద్యనభ్యసిస్తున్న ఇద్దరు విద్యార్థులు పాఠశాల నుంచి తప్పించుకుని వారి కంటపడ్డారు. కాగా వారిని మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి వివరాలు అడగగా..వారి పేర్లు చెక్క శ్రీ చరణ్, సాత్విక్ అని, పరకాలలోని శారదా విద్యాలయంల 9వ తరగతి ఒకరు, 10వ తరగతి మరొకరం చదువుతున్నామని తెలపడంతో..వారి వివరాలను సేకరించిన మొగుళ్ళపల్లి ఎస్ఐ బి అశోక్ పాఠశాల యజమాన్యంకు, విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారాన్ని అందించి వారికి అప్పగించారు. ప్రజారక్షణ కోసం నిరంతరం పనిచేస్తూ..మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ గ్రామాలలో గస్తీ కాస్తున్న పోలీసుల సేవలు మరువలేనివని, స్కూల్ నుండి తప్పించుకున్న విద్యార్థులకు ఏలాంటి ఆటంకాలు జరగకుండా..పెట్రోలింగ్ లో కనిపెట్టి తల్లిదండ్రులకు, పాఠశాల యజమాన్యానికి సమాచారాన్ని అందించి..విద్యార్థులను అప్పగించి..మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఎస్ఐ బి అశోక్ పాఠశాల యజమాన్యంకు, విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.



# ఘనంగా రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ సేవలు మరువలేనివి.

## కులమత బేధాలు పక్కనపెట్టి దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

## ఉద్యోగులు తమ విధులు కర్తవ్యం గా భావించి నిష్టతో పని చేయాలి

## -జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ వేడుకలు మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి స్మరించుకున్నారు. అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలను కలెక్టర్ తెలిపారు."హమారా విధానం, సంవిధాన్ %-% హమారా స్వాభిమాన్" అనే నినాదంతో కార్యక్రమం సాగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆవిష్కరించిన విలువలను గౌరవించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కులమత బేధాలను పక్కన పెట్టి, దేశ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.రాజ్యాంగంలోని పౌర హక్కులు ప్రతి ఒక్కరికీ సమానంగా చేరేలా చూడాల్సిన బాధ్యత మనందరిది అన్నారు. ఉద్యోగులు తమ విధులను కర్తవ్యంగా భావించి నిష్టతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, పాల్గొన్నారు.





# కేజీబీవీ, సర్వ శిక్ష ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలి.

## టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్ డిమాండ్.

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 26)



కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు(కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముల్కల కుమార్, ఖాజా ఫహీమోద్దీన్ జావిద్ , ఎం .ఏ.ఖాద్రీలు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు..ఈసందర్భంగా గోల్కొండ శ్రీధర్ మాట్లాడుతూ..చాలిచాలని జీతాలతో జీవితాలు గడుపడం రోజు రోజుకు భారం అవుతుందని, నిత్య అవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అందుకుంటున్నాయని పని భారం ఎక్కువ అవుతున్నా జీతాలు పెరుగటం లేదని ఉపాధ్యాయులు ఉద్యోగులు వాపోతున్నారన్నారు..టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త దశలవారీ పోరాటంలో భాగంగా నవంబర్ 27, 28 తేదిల్లో భోజన విరామ సమయంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఏళ్ల తరబడి తక్కువ వేతనంతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని వెంటనే ప్రభుత్వం స్పందించి తగు నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నారని అన్నారు.....గోల్కొండ శ్రీధర్, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి.

# నూతన బీటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నా

## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి నవంబర్ 26

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని ఘణ్ పూర్ గ్రామంలో ఈరోజు నూతన బీటీ రోడ్డును ఘణ్ పూర్ గ్రామం నుండి జుక్కల్ నియోజకవర్గం పరిధిలోని లోని వడ్లంతాండ %ూఔణ% రోడ్డు వరకు మొత్తం 2కోట్ల 14లక్షల రూపాయల నిధులతో తో బీటీ రోడ్డు మంజూరు చేయించిన సందర్భంగా ఈరోజు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నా శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కూడా రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు అలాగే సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ నీ కూడా అందివ్వడం జరుగుతుంది అలాగే వడ్లు కొనుగోలు చేసిన రెండు మూడు రోజులలోనే రైతుల ఖాతలోకి డబ్బులు వేయడం జరుగుతుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మరియు రాకేష్ కుమార్ షేట్కార్ రాష్ట యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాధుల్ సాబ్ సిడిసీ చైర్మన్,దామా నాగన్న మాజీ ఎంపీపీ సర్దార్ నాయక్ మాజీ జడ్పీటీసీ వినోద్ పాటిల్ రమేష్ చౌహాన్ పండరి రెడ్డి,పండరీనాథ్ రావు,ఆకుల రాములు,రవి. హనుమండ్లు దిగాంబర్ రావు,పెద్ద మల్ల రెడ్డి, జ్ఞానేశ్వర్ పాటిల్,పల్లవి పరుశురాం,గణేష్, శివాజీ నాయక్,మరియు ఘణ్ పూర్ గ్రామ ప్రజలు మరియు కంగ్టి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు









# మైనర్ బాలిక అదృశ్యం

## తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు..

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 26 )

కరీంనగర్ జిల్లా జమ్మికుంట లో ఓ మైనర్ బాలిక అదృశ్యం కావడంతో తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ వరంగంటి రవి తెలిపారు...వివరాల్లోకి వెళ్ళితే మంగళవారం రోజు ఫిర్యాదు దారులు అయిన కొడిదల భాగ్య భర్త బక్కయ్య కులం వడ్డెర స్థానికంగా మోతుకులగూడెం జమ్మికుంట తన కూతురైన కొడిదల అఖిల వయసు 16 సంవత్సరాలు అనునామే కనిపించకపోవడంతో తన తల్లి అయిన కొడిదల భాగ్య ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సిఐ వరంగంటి రవి ప్రకటనలో తెలిపారు.



# బేకరీ ఐటమ్ తినడం వల్లే విద్యార్థులకు అస్వస్థత

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

తెలంగాణ తెలుగు తెలుగు ప్రతినిధి

మాగనూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు మంగళవారం మధ్యాహ్నం భోజనానికి ముందు 22 మంది వివిధ బేకరీలు, దుకాణాలలో తినుబండారాలు కొనుక్కుని తిన్నారని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థులు పాఠశాల సమీపంలోని 14చోట్ల ఉన్న దుకాణాలు, బేకరీలలో తినుబండారాలు తిన్నందువల్లే భోజన అనంతరం ఆ విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు తెలిపారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నుంచి విద్యార్థులు అస్వస్థత కు గురి కాలేదని అధికారుల విచారణ లో తెలిసిందని కలెక్టర్ తెలిపారు. గతవారం ప్రతి హాస్టల్ మరియు రెసిడెన్షియల్ సంస్థలను కలెక్టర్ అదనపు కలెక్టర్ అసిస్టెంట్ కలెక్టరు ఆర్డీవోలు సందర్శించినట్లు తెలిపారు. పాత బియ్యం బస్తాలన్నీ మార్చేసినట్లు తెలిపారు. మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్లు అన్ని శాఖల అధికారులు పాఠశాలలను సందర్శించి తనిఖీ చేసి స్టాకులను ధ్రువీకరించారని తెలిపారు. పలు పాఠశాలల్లో నోటీసులు అందజేసి చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# కార్యకర్త కుటుంబానికి పరామర్శించి అంత్యక్రియలో పాల్గొన్న

## డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్ 26

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం చీమల్పాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సుభాష్ పాటిల్ తల్లి మృతి చెందిన విషయం తెలుసుకొని వారిని కుటుంబ సభ్యులకు పరామర్శించి అంత్యక్రియలకు హాజరైన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి వారితో పాటు కార్యక్రమంలో సాల్మన్ మాజీ సర్పంచ్.జ్ఞానేశ్వర్ పాటిల్. సుభాష్. సంజీవ్ రెడ్డి. బసిరెడ్డి నాయకులు . తదితరులు పాల్గొన్నారు.



# పొట్టి శ్రీరాములు విగ్రహానికి అడ్డంగా ఏర్పాటు చేసిన బోర్డు ను తొలగించాలి.

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 26 )

కరీంనగర్ పట్టణములోని టెలిఫోన్ ఆఫీస్ చౌరస్తా లో గల పొట్టి శ్రీరాములు ఐలాండ్ సర్కిల్లో మెప్మా డిపార్ట్మెంట్ చిరునామా పేరిట ఏర్పాటుచేసిన బోర్డు పై పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకులు మంగళవారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి రోజులలో కార్యక్రమాలు నిర్వహించడానికి అక్కడి ప్రాంతంలో ఏర్పాటుచేసిన బోర్డు అడ్డంకి గా ఉందన్నారు .ఆ బోర్డు ఏర్పాటు వల్ల పొట్టి శ్రీ రాములు విగ్రహం కనిపించడం లేదని , వెంటనే బోర్డును తొలగించడానికి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. మున్సిపల్ కమిషనర్ను కలిసిన వారిలో కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ , ప్రధాన కార్యదర్శి పెద్ది వేణు గోపాల్, కోశాధికారి సుద్దాల వెంకటేష్, కొంజర్ల శ్రీకాంత్,యువజన సంఘం అధ్యక్షుడు తణుకు సాయికృష్ణ,, చిట్టుమల్ల రాహుల్, యాంసాని కృష్ణ తదితరులు ఉన్నారు.



# శాంతి భద్రతల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించను

## -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్.

(తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 26)

శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పరకాల ఏసిపి కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం తనిఖీ చేసారు. తనిఖీ భాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలయము నకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీయడంతో పాటు, గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ ఏసిపి కిషన్ ను అడిగి తెలుసుకోవడంతో పాటు, పెండింగ్ లో వున్న ఎస్సీ,ఎస్టీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పరకాల సబ్%-%డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్‌తో పాటు, బ్యాంకులు, ఇతర ప్రధాన కూడళ్ళల్లో సిసి కెమెరాలు ఏర్పాటు అధికారులు చొరవ చూపించాలని, నేరాల కట్టడి కొంసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని. చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, సమాజంలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవసరమని, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, ఓపిక, సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ ఏసిపి కార్యాలయ అవరణలో మొక్కను నాటారు.ఈ తనిఖీలో ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్, ఏసిపి కిషోర్‌కుమార్, పరకాల సబ్%-%డివిజనల్ పోలీస్ అధికారులు, ఇన్స్‌స్పెక్టర్ క్రాంతికుమార్, ఎస్.ఐలు రమేష్, శివకృష్ణ, అశోక్, ప్రమోద్ కుమార్, పరమేశ్, యం.డి యాకూబ్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అల్లిపూర్ లో ఘనంగా పంచాయతీ దినోత్సవం

తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 26

ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా పంచాయతీ దినోత్సవంలో భాగంగా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో 4 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి,గ్రామంలో 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం రోజు జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు.అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి, సామూహిక ప్రతిజ్ఞ లో పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికులకు సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అల్లీపూర్, శ్రీరామ్ నగర్ రోడ్డు మంజూరు చేశామని,రాయికల్ పట్టణం లో 5 కోట్ల తో టీయుఎఫ్ఐడిసి నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,గురుకుల పాఠశాల కాస్మొటిక్ చార్జీలు 30 శాతం పెంచిన ఘనత రేవంత్ రెడ్డిదని,100 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ జగిత్యాల కు మంజూరు అయ్యిందని,వివిధ దేశాల్లో రాజ్యాంగాన్ని చదివి మన దేశానికి తగినట్లు రాజ్యాంగం రచించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని,నేడు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వారి ఆశయాలకు అనుగుణంగా ఉండాలనీ,ఆశయం కోసం పాటు పడాలని కోరారు.రాయికల్ అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ రాజ లింగం,కోల శ్రీనివాస్, రవీందర్ రావు,గన్నె రాజీ రెడ్డి,ముకీద్,వెంకటేష్,సంజీవ్ రావు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులతో కలిసివాహనదారులకు పూలు ఇస్తూ ట్రాఫిక్ నిబంధనల అవగాహన

## హుజురాబాద్ ఇన్స్పెక్టర్ తిరుమల్...

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 26 )

కరీంనగర్ జిల్లా హుజరాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులతో హుజురాబాద్ పోలీసు అధ్యక్షతలో హుజురాబాద్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు..ఇందులో చైతన్య స్కూల్ విద్యార్థులు రహదారి నుండి వెళ్లే మోటార్ వాహనదారులకు హెల్మెట్,సీట్ బెల్ట్, మైనర్ డ్రైవింగ్ తదితర అంశాలపై అవగాహన పోలీసుల సహాయంతో కల్పిస్తూ వాహనదారులకు గులాబీ పువ్వులను ఇచ్చారు.ప్రోగ్రాంలో విద్యార్థుల పాటు హుజురాబాద్ పోలీసులు పాల్గొని అందరికీ అవగాహన కల్పించారు..ప్రజలు వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని విధిగా హెల్మెట్స్, సీట్ బెల్ట్, ధరించాలని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణ ఇన్స్పెక్టర్ తిరుమల్ అవగాహన కల్పించారు..ప్రజలకు స్కూలు విద్యార్థులచే అవగాహన కార్యక్రమం చేపట్టిన హుజురాబాద్ ఇన్స్పెక్టర్ ని విద్యార్థులను పలువురు అభినందించారు.



# టిఆర్ఎస్ సమావేశంలో ప్లెక్సీ లొల్లి

**మహబూబ్ నగర్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటున ఏర్పాటు చేసిన బ్యానర్లు తమ పేర్లు ఎందుకు లేవని మాజీ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ని సభా వేదికన నిలదీశారు మేము కార్యకర్తలం కాదా మాకెందుకు అడగడం అవమానాలు జరుగుతున్నాయి అంటూ ఆయన ప్రశ్నించారు తాను మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్న సందర్భంలో ఒక్కనాడు కూడా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలు తన ఫోటో వేయలేదని ఆయన మండిపడ్డారు ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అందరూ డిసిప్లిన్ గా ఉండాలని ఎవరైనా డిసిప్లిన్ అధిగమిస్తే సస్పెండ్ చేయాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 29న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వారిని జైలుకు పంపిస్తామన్న రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలు: హరీశ్ రావు.

ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇంకెంత మంది బలి కావాలని ఆగ్రహం

వాంకిడి మరువకముందే మాగనూరులోనూ ఫుడ్ పాయిజన్ అయిందన్న హరీశ్ రావు

ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదన్న మాజీ మంత్రి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

హాస్టళ్లలో కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో హెచ్చరించారని, కానీ అవన్నీ వట్టి మాటలేనని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఈ ప్రభుత్వం నిర్లక్ష్యానికి ఇంకెంతమంది విద్యార్థులు ఆసుపత్రి పాలవ్వాలి? ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలి? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వానివి మాటలే తప్ప చేతలు లేవని విమర్శించారు. హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు.వాంకిడిలో వందమంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్?కు గురై పది రోజులు కూడా గడవలేదని, ఇప్పుడు మళ్లీ మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయినట్లు తెలిసిందన్నారు. 30 మంది విద్యార్థులు వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పితో మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నా, ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని మండిపడ్డారు. తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ... కనీస చర్యలకు ఉపక్రమించడం లేదని ఆరోపించారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం మాటలు నీటి మూటలే అయ్యాయన్నారు.



# మెట్రోరైల్ ను మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు విస్తరించాలి

\- మెట్రోరైల్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సత్తన్న.

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మెదక్ ఎం.పి.రఘునందన్ రావు లకు వినతిపత్రం అందజేత

**తెలుగు వెలుగు ప్రతినిధి**

పటాన్ చేరు:మెట్రోరైల్ ను మియాపూర్ నుండి పటాన్ చెరు మీదుగా ఇస్నాపూర్ వరకు విస్తరించాలని మెట్రోరైల్ సాధన సమితి అధ్యక్షులు మాజీ ఎంఎల్ఏ కే. సత్యనారాయణ మరియు సభ్యుల అధ్వర్యంలో కేంద్రబొగ్గుగనుల శాఖా మంత్రివర్యులు కిషన్ రెడ్డి , మెదక్ ఎంపీ రఘునందన్ రావు లకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, గత ప్రభుత్వం ఇస్నాపూర్ వరకు మెట్రో రైలు ను విస్తరించాలని ప్రతిపాదించిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీ.వో లో పటాన్ చెరు వరకు మాత్రమే ప్రతిపాదించిందని , సంగారెడ్డి జిల్లాకు లాభం జరగాలంటే పారిశ్రామిక వాడ ఇస్నాపూర్ పూర్ వరకు మెట్రో ను పొడగించాల్సిందే అని మెట్రోరైల్ సాధన సమితి సభ్యులు డిమాండ్ చేయడం ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేవిధంగా చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి వర్యులను కిషన్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘురందన్ రావు ని కోరడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించినట్టు మెట్రోరైల్ సాధన సమితి సభ్యులు రుద్రారం శంకర్ , అబ్దుల్ బాసిత్, ఈర్ల రాజు ముదిరాజ్, మెట్టు శ్రీధర్, పన్యాల శ్రీనివాస్ రెడ్డి ప్రకటనలో తెలపడం జరిగింది



# వారం రోజులుగా కనిపించకుండా పోయిన వ్యక్తి శవం లభ్యము

**సంగారెడ్డి : తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :నవంబర్ 26:**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లాల్ సాబ్ గడ్డకు చెందిన షేక్ ఖాజీమ్ (42) అనే వ్యక్తి శవం కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామ శివారులో గల గ్యాస్ కంపెనీ వెనకాల శవం లభ్యమైనట్లు కోహిర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ ప్రకటించగా శవాన్ని గుర్తించిన సంగారెడ్డి పరిధిలోని నల్ సాబ్ గడ్డ కు చెందిన షేక్ ఖాజీమ్(42) అనే వ్యక్తి కుటుంబ సభ్యులు వారం రోజులుగా కనిపించడం లేదని కోహిర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా శవాన్ని గుర్తించిన కోహిర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ కుటుంబ సభ్యులకి తెలపగా కుటుంబ సభ్యులు శవాన్ని పరిశీలించి తమ వ్యక్తిగా గుర్తించి శవపరీక్ష అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించగా అంత్యక్రియలు నిర్వహించారు



## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా

# రాజ్యాంగ దినోత్సవ వేడుకలు...

## భారతరాజ్యాంగం చూపిన బాటలో నడుస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం..

రాజ్యాంగాన్ని గౌరవిస్తున్న చరిత్ర బీజేపీ ది..

రాజ్యాంగానికి తూట్లు పొడిచిన చరిత్ర కాంగ్రెస్ ది...

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 26)**



భారత రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26న పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు కార్యకర్తలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ పరిరక్షణ, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని బిజెపి శ్రేణులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం , న్యాయం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ భారత రాజ్యాంగం రూపొందించబడిందని, భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి నేటికీ 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ ప్రజలందరికీ బిజెపి జిల్లా శాఖ పక్షాన రాజ్యాంగ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కేంద్రంలోని ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగం చూపిన బాటలో నడుస్తుందని, భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు.2015 అక్టోబర్ 11న ముంబైలో సమానత్వ జ్ఞాపిక దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రధాని మోదీ పునాదిరాయి వేస్తూ నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవ ప్రకటన చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పటివరకు నంబర్ 26ను కేవలం లాడేగా జరుపుకునే వాళ్ళమని, రాజ్యాంగ పిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తిస్తూ , రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాల ను కొనసాగించే విధంగా ప్రధాని నిర్ణయంతో ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా నవంబర్ 26న దేశవ్యాప్తంగా రాజ్యాంగ ప్రాధాన్యం, అంబేద్కర్ ఆశయాలపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. రాజ్యాంగ సూత్రాలు, ఆశయాల నుండి సదాస్ఫూర్తి పొందిన ప్రధాని మోదీ "సంవిధాన్ గౌరవ యాత్ర "ద్వారా రాజ్యాంగ సూత్రాలను ప్రజల వద్దకు తీసుకెళ్లారని, రాజ్యాంగ విలువల ప్రాతిపదికగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవ ప్రకటన, జమ్మూ కాశ్మీర్ కు సంబంధించిన 370 ఆర్టికల్ రద్దు ద్వారా ఒకే దేశం, ఒకే రాజ్యాంగం కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే అమలు చేసిందన్నారు. అలాగే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితానికి సంబంధించిన పంచ తీర్థం నిర్మాణం ద్వారా ఆయన స్మృతికి మోదీ ప్రభుత్వం ఘన నివాళులు అర్పిస్తూ, రాజ్యాంగం పట్ల నిబద్ధతను చాటుకుంటూ వికసిత్ భారత్ వైపు పయనిస్తుందన్నారు. దేశాన్ని దశాబ్దాలు ఏలిన కాంగ్రెస్ అంబేద్కర్ ను ఎన్నికల్లో ఓడించిన ఘన కీర్తి , అలాగే అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచిన చరిత్ర ఉందన్నారు. కాంగ్రెస్ ఎప్పుడు రాజ్యాంగాన్ని గౌరవించలేదని, రాజ్యాంగాన్ని అపహాస్యం చేసి , దేశంలో ఎమర్జెన్సీ రోజులు తీసుకువచ్చిన చరిత్ర కాంగ్రెస్ కే ఉందన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్, ఇ నుకొండ నాగేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, గుర్రాల వెంకటరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్, పుప్పాల రఘు, అసెంబ్లీ కన్వీనర్లు దుబ్బాల శ్రీనివాస్, గౌతమ్ రెడ్డి , బండ రమణారెడ్డి, పసుపులేటి శివానందం, దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి వేణు ప్రసాద్, సత్యనారాయణ, సంతోష్, జాడి బాల్ రెడ్డి, శశి, సుధాకర్ , నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాకొండలో అక్రమ ఇసుక డంపులు సిజ్





ఇసుక డంపులు సిజ్ చేసిన....మరికల్ తహసీల్దార్ జమీల్, ఆర్ఐ సుధాకర్ రెడ్డి

50 ట్రిప్పుల ఇసుకను... మరికల్ ఏఎస్ఐకు అప్పగింత

సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణపేట్**

నారాయణపేట జిల్లా మరికల్ మండలం రాకొండ గ్రామంలో గత కొంతకాలంగా ఇసుక మాఫియా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుందని సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్ చేస్తున్న పోరాటం ఫలించింది. రాకొండ గ్రామంలో ఇసుక మాఫియా పట్టపగలు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న పట్టించుకోవడం లేదని సామాజిక కార్యకర్త ప్రవీణ్ చేస్తున్న పోరాటానికి మంగళవారం ఎట్టకేలకు ఫలితం దక్కింది. ఈ నేపథ్యంలోనే రాకొండ గ్రామంలో అక్రమ ఇసుక డంపులను మరికల్ తహసీల్దార్ జమీల్, ఆర్ఐ సుధాకర్ రెడ్డిలు మంగళవారం సిజ్ చేశారు. అనంతరం సిజ్ చేసిన 50 ట్రిప్పుల ఇసుకను మరికల్ ఏఎస్ఐకు అప్పగించారు.

**ఇసుక అక్రమ రవాణా ను....అడ్డుకుంటాం**

నారాయణపేట జిల్లా మరికల్ మండలంలో రాకొండ గ్రామంలో ఇసుక మాఫియా మళ్లీ, మళ్ళీ రెచ్చిపోతున్న....అడ్డుకోవాల్సిన పోలీస్, మైనింగ్, రెవిన్యూ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టుగా, తాపీగా చోద్యం చూస్తున్నారని సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్ విమర్శించారు. అంతేకాకుండా

గతంలో ఇసుక మాఫియాకు కొందరు స్థానిక పోలీసులు, రెవిన్యూ అధికారులు కొమ్ముకాస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువేత్తయని అయన ఆరోపించారు. రాకొండ ఇసుక మాఫియాను అడ్డుకుంటామని, ఇసుక మాఫియాపై వాల్టా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయిస్తామని సామాజిక కార్యకర్త, నేనుసైతం" స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిద్ది ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ఖాళీగా ఉన్న అన్ని శాఖలలో ఉద్యోగాలు భర్తీ చేయాలి

జిల్లాలో గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను అరికట్టాలి

విచ్చలవిడిగా విజృంభిస్తున్న మద్యం బెల్ట్ షాపులను ఎత్తివేయాలి

ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్

**తెలుగు వెలుగు ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కావస్తున్నా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా వ్యవహరిస్తుందని, ఎన్నికల ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీలు ఇచ్చి నేడు అవి అమలు చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూనుకోలేదని ఇది ముమ్మాటికీ అప్రజాస్వామికమని ఖమ్మం జిల్లా కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదారపు ఉమాశంకర్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ మరియు ఖమ్మం జిల్లా కార్యదర్శి గొర్రెపాటి రమేష్ పాల్గొని మాట్లాడారు. రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోయి గ్రామీణ ప్రాంతాలలో విచ్చలవిడిగా గంజాయి, డ్రగ్స్, మాఫియా మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత, నిరుద్యోగులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం వెంటనే ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయాలని, సంవత్సరానికి సరిపడా ఉద్యోగాలు జంబో క్యాలెండర్ ద్వారా ప్రకటించాలని అంతేకాకుండా అన్ని శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ఏకకాలంలో పూర్తి చేయాలని వారు అన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. చేయడానికి పని లేక డిగ్రీలు చదువుకొని ఏమి చేయాలో తోచక సంఘ విద్రోహ కార్యకలాపాలకు గురౌతున్నారన్నారు. చదువుకున్న వారికి ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వం మద్యం బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా పర్మిషన్లు ఇచ్చి సంతల్లో కూరగాయల అమ్మిన చందంగా మద్యం అమ్ముతున్నారని తక్షణమే రాష్ట్రంలో ఉన్న మద్యం బెల్టు షాపులను ఎత్తివేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న శీతాకాల సమావేశాలలో నిరుద్యోగుల పక్షాన దశల వారి ఆందోళన కార్యక్రమాల పిలుపులో భాగంగా రాష్ట్రంలో నిరుద్యోగులను ఏకం చేసి మిగతా సంఘాలను ఐక్యం చేసి అసెంబ్లీని ముట్టడిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా ఉపేందర్, సహాయ కార్యదర్శి బేతంపూడి నాగరాజు, కోలా దర్గయ్య, షబ్బీర్, అలెం గురవయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.ఇట్లు గొర్రెపాటి రమేష్ ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం జిల్లా కార్యదర్శి సెల్ 9849613833

# దుండిగల్ మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యం:

### పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ కార్యాలయంలో పురపాలక చైర్-పర్సన్ శ్రీమతి శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అధ్యక్షతన సాధారణ సర్వ సభ సమావేశంను కౌన్సిల్ హాల్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుందిగల్ మున్సిపల్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తూ ఉన్నామన్నారు.దుందిగల్ మునిసిపల్ ప్రాంతాన్ని కౌన్సిల్ సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామని మరింత అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని,పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు కౌన్సిల్ సభ్యులతో పాటుగా ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు.మున్సిపల్ అభివృద్ధిలో శక్తివంతన లేకుండా కృషి చేస్తామని ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు.ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్.వో.ప్రభాకర్ ని కౌన్సిల్ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు,ఎమార్వో మతీన్,కమీషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ,కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ,కుంటి అరుణ నాగరాజు,అమరం గోపాల్ రెడ్డి,జక్కుల క్రిష్ణ యాదవ్,జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్,ఆనంద్ కుమార్,సాయి యాదవ్,మహేందర్ యాదవ్, శివానురి నవనీత మల్లేష్,ఎల్లుగారి సత్యనారాయణ,భరత్ కుమార్,పీసరి బాలమని క్రిష్ణ రెడ్డి,మౌనిక విష్ణు వర్ధన్ రెడ్డి,మాదాస్ వెంకటేష్,కొర్ర శంకర్ నాయక్,జోస్ఫిన్ సుధాకర్ రెడ్డి,ఏ.ఈ.సురేందర్ నాయక్,మేనేజర్ సునంద,ఆర్.వో.ప్రభాకర్, మునిసిపల్,ఇరిగేషన్, రెవెన్యూ,తదితర సిబ్బంది పాల్గొన్నారు..



# రాజకీయాల మధ్యన ప్రజలను లాగొద్దు...

### ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా అధికారులు చూడాలి...

### కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రజలకు అందించే సంక్షేమ పథకాల సరైన సమయంలో చేరే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, రాజకీయాలలో ప్రజలను లాగవద్దని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు.కూకట్ పల్లి నియోజకవర్గంలోని కూకట్ పల్లి , బాలానగర్ ఎమ్మార్వో కార్యాలయంలో 504 లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నిన్న అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినందుకు నేడు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారన్నారు. చెక్కులు ఇవ్వకుండా నెల రోజులుగా అధికారులు మంత్రి రాక కోసం నిలిపివేసిన కొంతమంది గ్రూపులలో చెక్కులు వచ్చి వారం రోజులు అవుతుందని వాట్సప్ గ్రూపులలో తప్పుడు ప్రచారం చేయడం సరైనది పద్ధతి కాదని రాజకీయాల మధ్యన ప్రజలను లాగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని అదేవిధంగా రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంక్షేమ పథకాలు అందజేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్, శిరీష బాబురావు సబిహా గౌసుద్దీన్, జూపల్లి సత్యనారాయణ, రవీందర్ రెడ్డి, సతీష్ గౌడ్, నరసింహ యాదవ్, మాజీ కార్పొరేటర్లు బాబురావు తూము శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# వెంకట పాపయ్య నగర్ లో ఘనంగా మహా పడిపూజ కార్యక్రమం...

### ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకట పాపాయి నగర్ లో చింతల అక్షిత్ మణికంఠ గురుస్వామి, రాంబాబు, నాగ తేజ, రామతేజ, నాగరాజు, నర్సింగరావు స్వాముల ఆధ్వర్యంలో 18వ పడి మెట్టు అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. స్వాముల శరణుఘోషల మధ్య భజనలు కీర్తనలు పడుతూ పడి పూజ చేశారు. శ్రీ అయ్యప్ప పడిపూజ మహోత్సవానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, ఎర్రబెల్లి సతీష్ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప చల్లని చూపు తప్పక ఉంటుందని అన్నారు. అయ్యప్పస్వామి ఆశీస్సులతో ప్రజల సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం కేశవ పంతులు, భజన గంగపుత్ర నర్సింగ్ రావు నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు, దామోదర్ రావు, వడ్డేపల్లి రంగారావు, రామకృష్ణ గౌడ్ , జర్నలిస్టులో పరమేష్, నాగరాజ్ యాదవ్, స్థానికులు నాగేశ్వరరావు, శ్రీనివాసులు, అల్లు భగవాన్, ప్రభాకర్, గోపి చారి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం..

### కార్మిక భవన నిర్మాణ అధ్యక్షులు సామెలు..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

భారత రాజ్యాంగానీ పార్లమెంటులో ఆమోదించి నేటికీ 75 సంవత్సరాలు నిండిన సందర్భంగా జగద్గిరిగుట్ట భవన నిర్మాణ కార్మిక సంగం అధ్యక్షుడు సమెల్,కార్యదర్శి ఓ.రాములు ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాండ్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాలలు వేసి సంబరాలు జరుపుకోన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కే.యేసు రత్నం,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చర్లపల్లి రాములు హాజరై వారు మాట్లాడుతూ భారతదేశ పౌరులు ఎవరైనా ఈ యొక్క రాజ్యాంగాన్ని తప్పకుండా చదవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ రాజ్యాంగం ఒక మనిషికి,ఒక మతానికి,ఒక కులానికో,ఒక వర్గానికో కాకుండా మన దేశాన్ని మనల్ని మనం ఎట్లా కాపాడుకోవలో అందులో క్లుప్తంగా పొందుపరిచి ఉన్నదని అన్నారు.ఆ రోజుల్లోనే మతం కాదు కులం కాదు మానవత్వమే గొప్పదని చాటి చెప్పిన వీరుడు మన బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.మను ధర్మ శాస్త్రం పై యుద్ధం చేసి దూర దృష్టితో రాసిన రాజ్యాంగం అంటే ఈ రోజుల్లో మనిషిని మనిషిగా చూసే హక్కులను పొందుపరిచిన మహా శక్తి అంబేద్కర్ అని కొనియాడారు. మన భారతదేశంలో రాజ్యాంగం ప్రతి ఒక్కరి ఇంటిలో ఉండాలని ప్రతి ఒక్కరు చదువుకోవాలని రాజ్యాంగాన్ని చదివినప్పుడే మనిషికి మనిషి మధ్య విభేదాలు అనేటివి తగ్గుతాయని కులం,మతం అనే విభేదాలు లేకుండా అందరూ సమానంగా జీవిస్తారని,ప్రజలకు పిలుపునిచ్చారు.భారతదేశ బిడ్డలందరూ భారత రాజ్యాంగానికి లోబడి ఉన్నందున మహిళలకు కూడా సమాన హక్కు లభించిందని గుర్తు చేశారు.సంవత్సరం పొడవునా పట్టణాలు పల్లెలె కాకుండా వాడ వాడల రాజ్యాంగ దినోత్సవం లో పాల్గొనాలని అన్నారు.ప్రతి సంవత్సరం నవంబరు 26 రోజున భారతదేశ కార్మికులందరికీ వేతనంతో కూడుకున్న సెలవులను భారత ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం అధ్యక్షులు వి.హరినాధ రావు,భవన నిర్మాణ కార్మికులు ఆశప్ప,సాయిలు, కిష్టయ్య, అశోక్,ప్రవీణ్, మల్లయ్య, కిషన్, కాశప్ప,ఆరోగ్యం తదితరులు పాల్గొన్నారు..




# కెపిహెచ్బి కాలనీలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కే పి హెచ్ బి డివిజన్ పరిధిలోని కెపిహెచ్బి కాలనీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, కే పి హెచ్ బి ఫేజ్-3 సాయి వినయ్ మిల్క్ బూత్ వద్ద సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం జరిగింది. కాలనీవాసులు, 100/-రూ రుసుము చెల్లించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవడం జరిగింది. తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్న వారికి 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం అందిస్తుంద నీ తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యురాలు ఉప్పల పద్మా చౌదరి, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, కిషోర్ కేతినేని, జాస్తి రమాదేవి, శివసత్యనారాయణ, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, తెలుగు యువత నాయకులు కాకర్ల గోపికృష్ణ, కొల్లూరి శ్రీదేవి, మదన్మోహన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# మానసాదేవి హెూమం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్,ప్రగతి నగర్ లో పట్టాభి రామాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణములోని గౌరీ శంకర స్వామి ఆలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని మానసాదేవి హెూమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్,బ్రహ్మశ్రీ డా? శ్రీ మాడుగుల నాగఫణిశర్మ గార్లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.కార్తీకమాసం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సినీ నటుడు సుమన్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి,సెక్రెటరీ ధనరాజ్ యాదవ్, అరవింద్,వెంకట్ రెడ్డి,రంగారెడ్డి,రాములు,రవీందర్,తులసీదాస్,ఉమా,జయ,వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు..



# కమిషనర్ కి వినతిపత్రం అందచేసిన మల్లంపేట్ ఆంజనేయులు ముదిరాజ్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగినది.గతంలో కూడా నిజాంపేట్ కమిషనర్ కి లెటర్ ఇవ్వడం జరిగినది.హెచ్ఎండిఏ కమిషనర్ ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు 15 రోజులలో చేయగలరని నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ కు,కుత్బుల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ కు లెటర్ ఇవ్వడం జరిగినది.దయచేసి కలెక్టర్ కి,హెచ్ఎండిఏ డిపార్ట్మెంట్ కమిషనర్ కి,నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ కి మల్లంపేటలో అధికంగా రోడ్డు జామ అవడం వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున హాస్పిటల్ కు వెళ్లే పేషెంట్లకు చాలా కష్టంగా ఉంది.ఒక అంబులెన్స్ మల్లంపేట నుండి బాచుపల్లి వెళ్లాలంటే రెండు గంటల సమయం పడుతుంది.దయచేసి ఈ యొక్క ఓల్డ్ హైదరాబాద్ రోడ్డును వేయగలరని కోరుచున్నాము.ప్రణీత్ ఆంటీల గేటు తీయమని మేము కంప్లైంట్ పెడితే పక్కనే ఉన్న ప్రైవేటు వ్యక్తులకు ఒక ఎకరం జాగా ఉన్న వ్యక్తికి అప్రూచ్ రోడ్ ఇచ్చారు.కానీ మల్లంపేట ప్రజలకు రోడ్డు ఇవ్వడం లేదు. ప్రణీత్ ఆంటీల డ్రైనేజీ మొత్తం మల్లంపేట చెరువులో కలుషితం చేస్తున్నారు.దయచేసి ఈ యొక్క రోడ్డు ఇచ్చి ఈ యొక్క డ్రైనేజీ ని ఆపగలరని కోరుచున్నాము..

# ప్రజా సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది...

### సంక్షేమ పథకాలలో ఎలాంటి రాజకీయాలు ఉండవు...

### ఆరు గ్యారెంటిల అమలే లక్ష్యం, 3.54 లక్షల కళ్యాణ లక్ష్మి,

### షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్నాం..

### మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తుందని మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో మూడు కోట్ల 54 లక్షల షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని అన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వంపై ప్రజలు ఆశతో ఉంటారని ప్రజల ఆశలను వమ్ము చేయకుండా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఎలాంటి పక్షపాత ధోరణి ఉండదని అలా ఎవరైనా భావిస్తే వారి భ్రమే అవుతుందన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. భవిష్యత్తులో సైతం ప్రజల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి బి బ్లాక్ అధ్యక్షులు తుమ్మూ వేణు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు వెంకటేశ్వరరావు డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ కృష్ణ రాజ్ పుత్, సతీష్ గౌడ్, మహమ్మద్, మేకల రమేష్, మధు గౌడ్, లక్ష్మినారాయణ, మస్తాన్ రెడ్డి, కనకయ్య ముదిరాజ్,అక్బర్, శివ చౌదరి, నలిని కాంత్,భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# దీక్షా దివస్ సన్నహక సమావేశంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శంషాబాద్ దగ్గర రంగారెడ్డి జిల్లా తెలంగాణ భవన్ లో జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన ఈ నేల 29 నాడు జరిగే దీక్ష దివస్ సన్నాహక్క సమావేశనికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు మహమూద్ అలీ, పటోళ్ల సబిత ఇంద్ర రెడ్డి వచ్చిన కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ సాయిబాబా, రవి యాదవ్, శేలింగంపల్లి నియోజకవర్గ నాయకులతో కలిసి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ నవంబర్ 29 నా తెలంగాణ గురించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా డిసెంబర్ 9 వరకు దీక్ష చేపట్టి తెలంగాణ సాధించిన గొప్ప వ్యక్తి కెసిఆర్ అని, ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిడిపి పార్టీలో ఉండి కూడా ఆరోజు తెలంగాణ కెసిఆర్ వల్లనే వచ్చిందని సోనియా గాంధీ బలి దేవత అని అన్నారు. అనుకోకుండా ముఖ్యమంత్రి అవగానే మెమొరీ లాస్ అయినట్టుంది తర్వాత సోనియా గాంధీ దేవత అని తెలంగాణ ఇచ్చిందని కేసీఆర్ వల్ల కాదని అంటున్నారు. ఈ 29వ తేదీన నిర్వహించే దీక్ష దివస్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలిసే విధంగా చేసి ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగి కెసిఆర్ వల్లనే తెలంగాణ వచ్చిందని గుర్తొచ్చే విధంగా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మిద్దెల మల్లారెడ్డి, అల్వాల్ గిరిబాబు, మనీష్, పర్వతాల సతీష్ కుమార్, రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.



# లగచర్ల గిరిజన రైతులను బెదిరించి పంట భూములను అన్యాయంగా లాక్కోవద్దు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో గిరిజనుల సమస్యలను తెలుపుతూ పరిష్కారం దిశగా సహకరించాలని కోరుతూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని జేఎస్టీయూచ్ బంజారా విద్యార్థి సంఘం అధ్యక్షులు ధారావత్ వినోద్ నాయక్ కలిశారు. గిరిజన రైతుల భూములను అన్యాయంగా లాక్కోవద్దు గిరిజనుల కు న్యాయం చేసేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక చర్యలు రూపొందించాలి. గిరిజనులకు అన్యాయం జరిగితే రాష్ట్రం లోని అన్ని గిరిజన విద్యార్థి సంఘాలు ఏకం అయి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుంది. అలాగే గ్రూప్-1 లో గిరిజనులకు రిజర్వేషన్ ఇవ్వకపోవడం మెల్ల మెల్లగా గిరిజనుల రిజర్వేషన్ తీసివేయడం లాంటి కుట్రలు మానుకోవాలని, రిజర్వేషన్ పట్ల గాని గిరిజనుల భూముల విషయం పై గాని గిరిజన ప్రజలతో సంప్రదింపులు చేసిన తరువాత అంగీకారం తో మాత్రమే భూములను తీసుకోవాలి,గిరిజన మహిళలపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసుల పై చర్యలు తీసుకోవాలనీ భూములపై ఆధారపడి జీవిస్తున్న గిరిజనులకు నష్టపరిహారంగా భూమి ప్రస్తుత విలువకు 10 రెట్లు ఇవ్వాలని , ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బంజారా విద్యార్థి సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాము.



